7th ANNIVERSARY CELEBRATIONS

# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY









SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 07 | సంచిక : 325 | అమలాపురం | ఎడిటర్ :కె. సునీల్‌కుమార్ | ఆదివారం | 14 జూలై 2024 | పేజీలు : 12 | వెల : 2/-


## బాబు చుట్టూ తమ్ముళ్ల ముళ్లు!



### గ్రౌండ్ దెబ్బతింటోందా..?

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** క్షేత్రస్థాయిలో టిడిపి నాయకులు దూకుడు ఎక్కువగా ఉంది. ఈ విషయం బహుశా చంద్రబాబుకు కూడా తెలిసే ఉంటుంది. పార్టీ అధినేతగా, ముఖ్యమంత్రిగా ఆయనకు రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో అందించే వ్యవస్థ అన్న విషయం తెలిసిందే. ఆయన పార్టీ అధినేతగా గత ఐదు సంవత్సరాలు ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎక్కడ ఏం జరిగినా క్షణాల్లో అందిపుచ్చుకునే వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి ఆయనకు ఇంటెలిజెన్స్ వ్యవస్థ, పోలీస్ వ్యవస్థ చేతుల్లోనే ఉన్నాయి కాబట్టి ఎక్కడ ఏం జరుగుతుందనేది తెలుసుంది. ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా టిడిపి అధికారంలోకి రావడంతో కొంతమంది నాయకులు వ్యవహరిస్తున్న తీరు, సోషల్ మీడియాలో పెడుతున్న పోస్టులు వంటివి పార్టీ అధినేతను ఇబ్బంది కలిగించేలా పార్టీలో ఇతర నాయకులను ఇబ్బంది కలిగించేలా ఉండటం గమనార్హం. ప్రస్తుతం నామినేటెడ్ పోస్టుల పర్వం తరుముకొచ్చింది. ఈ పోస్టుల విషయంలో అర్హతను బట్టి చంద్రబాబు నిర్ణయిస్తారని ఇప్పటికే ప్రకటించారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తల నుంచి ఆయన అభిప్రాయాలు తీసుకుంటున్నారు. ఏ నాయకుడు ఎన్నికల సమయంలో ఎలా పనిచేశాడు? ఏ నాయకుడు ప్రజలకు చేరువయ్యారు? అనేది తెలుసుకుంటారు. నిజంగా పనిచేసిన వాళ్ళు ఎంతమంది అనేది చంద్రబాబు మిగతా 2లో..

### ఆ సంస్కృతికి స్వస్తి పలకాలి !

సాధారణంగా కాస్త వయసులో పెద్దవాళ్లు ఎవరైనా కనిపిస్తే కాళ్లకు దండం పెడుతుంటారు చిన్నవాళ్లు! అయితే... చాలా మంది ఈ సంస్కృతి వద్దని... భగవంతుడికి, తల్లి తండ్రులకు పాదాలకు మాత్రమే దండం పెట్టాలని అంటుంటారు. గరికపాటి నరసింహారావు కూడా పలు సందర్భాల్లో ఈ విషయాన్ని ప్రస్తావించారు. తన కాళ్లకు దండం పెట్టి తన పాండిత్యాన్ని కొట్టేయలేరని చమత్కరిస్తుంటారు. ఈ సమయంలో మిగతా 2లో..

### ఉప ఎన్నికల ఫలితాలతో బీజేపీకి షాక్ ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్** ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చినప్పటికీ... బీజేపీకి సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే మ్యాజిక్ ఫిగర్ రాలేదు! ఈ నేపథ్యంలో ఇటూ చంద్రబాబు, అటు నితీష్ కుమార్ ల భుజాలపై ఆనుకుని బండి నడిపిస్తున్నారు. ఈ సమయంలో ఉప ఎన్నికల ఫలితాలు ఎన్డీయేకి బిగ్ షాకిచ్చాయని తెలుస్తోంది. అవును దేశవ్యాప్తంగా 7 రాష్ట్రాల్లోని 13 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలు శనివారం వెలువడుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల అనంతరం అధికార ఎన్డీయే, విపక్ష ఇండియా కూటమి ఎదుర్కొన్న తొలి పరీక్ష మిగతా 2లో..



### పిఠాపురం గురుకుల పాఠశాల పిఈటి టీచర్ క్రూరత్వం

4

## గులాబీ కారుకు మరో దెబ్బ !

### హస్తం గూటికి గ్రేటర్ ఎమ్మెల్యే గాంధీ



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్** ఒకరు తరువాత మరొకరు చొప్పున.. రానున్న కొద్ది రోజుల్లో బీఆర్ఎస్ ను ఖాళీ చేయాలన్న లక్ష్యంతో పని చేస్తున్న రేవంత్ సర్కారు.. ఆ క్రమంలో మరో పెద్ద అడుగు వేసిందని చెప్పాలి. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బీఆర్ఎస్ కు చెందిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కాంగ్రెస్ కండువా కప్పుకోవటం తెలిసిందే. ఇది జరిగిన 24 గంటల కంటే తక్కువ సమయంలోనే గ్రేటర్ మిగతా 2లో..

## అధికారం పోయాక జగన్ ప్రజాదర్బార్ !



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలని అంటారు. కానీ, చిత్రం ఏంటంటే.. వైసీపీ అధినేత జగన్ మాత్రం అధికారంలో ఉండగా.. ప్రజలను పట్టించుకోలేక పోయారు. రాష్ట్రంలో విధ్వంసాలు జరుగుతున్నాయని.. వైసీపీ నాయకులు దోపిడీ చేస్తున్నారని చెప్పిన పుడు ఆయన పెద్దగా పట్టించు కోలేదు. అంతా ప్రతిపక్షాల కుట్ర.. తన ప్రజా ప్రభుత్వంపై జరుగుతున్న దాడిగానే ఆయన అభివర్ణించారు. నిమ్మకు నీరెత్తినట్టు మౌనంగా ఉన్నారు. కానీ.. ఇప్పుడు అధికారం కోల్పోయిన తర్వాత.. వైసీపీ ని ప్రజలు బుట్టదాఖలు చేసిన తర్వాత.. ఇల్లు చక్కదిద్దుకునే ప్రయత్నాలు చేపట్టారు. ఈ నెల 15 నుంచి తాడేపల్లిలోని తన నివాసంలో మిగతా 2లో..

## పవన్ కోరుకున్న ఐఏఎస్ ఆఫీసర్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** సమకాలీన రాజకీయాలకు భిన్నంగా ఉండే అధినేతల్లో జనసేనాని పవన్ కల్యాణ్ కనిపిస్తారు. సినీ నటుడిగా ఆయనకున్న ప్రజాదరణ ఎంతన్న సంగతి తెలిసిందే. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన వేళలో ఆయన మిగతా 2లో..

### ఆర్యాపురం బ్యాంకు ఎన్నికల బరిలో 34మంది అభ్యర్థులు



4

## వందేళ్ల ఆరెస్సెస్ !




**ముంబై :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ని 1925లో స్థాపించారు. సరిగ్గా 2025 నాటికి వందేళ్ళు పూర్తి అవుతాయి. ఒక శతాబ్దం పాటు ఒక సంస్థ నడపడం అంటే మామూలు విషయం కాదు, పైగా ఈ రోజుకీ ఆరెస్సెస్ ఒక డిబేటింగ్ పాయింట్ గా మెయిన్ స్ట్రీమ్ పాలిటిక్స్ లో ఉంది. ఆరెస్సెస్ కి ఉన్న రాజకీయ అంగమే బీజేపీ అని చెబుతారు. ఆరెస్సెస్ లక్ష్యం హిందూ రాష్ట్రం అని కూడా అంటారు. అయితే అన్ని ప్రాంతాలు అన్ని వర్గాలు అందరూ ఒక్కటిగా ఉండాలన్నదే తమ విధానం అని ఆరెస్సెస్ ఇటీవల కాలంలో అనేక సార్లు స్పష్టం చేసింది. అదే విధంగా హిందూత్వ భావన అంటే అది ఒక జీవన విధానం తప్ప మతం కాదని కూడా ఆరెస్సెస్ ప్రముఖులు వాదిస్తూ వచ్చారు. మరోవైపు మిగతా 2లో..

## జంపింగ్‌ల తీరుతో సంక్షోభంలో వైసీపీ !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్నికల ఫలితాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో తీవ్ర సంక్షోభానికి దారితీసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కేవలం 11 ఎమ్మెల్యే, 4 ఎంపీ స్థానాలకు పరిమితమైపోయిన వైసీపీ శిబిరంలో ప్రస్తుతం నిశ్శబ్దం తాండవిస్తున్నది. గత ఐదేళ్లలో అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడిన మంత్రులు, ఎమ్మెల్యేలు టీడీపీ ప్రభుత్వం తీసుకునే చర్యల నుండి ఎలా తప్పించుకోవాలా ? అన్న ఆలోచనలో పడ్డారు. అయితే ఇదే సమయంలో వైసీపీ పాలనలో పదవులు లభించినా ప్రాధాన్యత లభించక, నిర్లక్ష్యం, వివక్షకు గురయిన కొందరు ఎమ్మెల్సీలు అధికార తెలుగుదేశం పార్టీలో చేరాలని ఉత్సాహం మిగతా 2లో..

## అవంతి వైసీపీని వీడనున్నారా ?



**విశాఖపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** విశాఖ జిల్లాకు చెందిన మాజీ మంత్రి వైసీపీ సీనియర్ నేత అవంతి శ్రీనివాసరావు వైసీపీని వీడబోతున్నారా అంటే ప్రచారం మాత్రం అలాగే సాగుతోంది. ఆయన పార్టీ సమీక్షలకు రావడం లేదు. గత నెల రోజులుగా ఆయన పెద్దగా హడావిడి చేయడంలేదు. భీమిలీలో 9 వేల ఓట్ల తేడాతో 2019 ఎన్నికల్లో గెలిచిన అవంతి 70 వేల పై చిలుకు తేడాతో 2024 ఎన్నికల్లో ఓటమి పాలు అయ్యారు. ఆయనకు విద్యా సంస్థలు ఉన్నాయి. అవి భీమిలీ నియోజకవర్గం పరిధితో పాటు మిగతా 2లో..

## పాక్‌లో ఇమ్రాన్ 'గెలుపు'..!



**లాహోర్ :** ఒకే రోజున అంతర్జాతీయంగా చోటు చేసుకున్న రెండు పరిణామాలు.. అవి కూడా భారత్ కు అత్యంత దగ్గరగా ఉండే దేశాలు కావటం ఆసక్తికర పరిణామంగా చెప్పాలి. అందులో ఒకటి పాకిస్థాన్ మాజీ ప్రధాని వ్యవహారం అయితే.. మరొకటి నేపాల్ ప్రధానికి సంబంధించింది. ఈ రెండు అంశాలు ఆయా దేశాల్లో అత్యంత కీలక పరిణామాలుగా చెప్పాలి. ఒకే రోజున చోటు చేసుకున్న ఈ రెండు కీలక పరిణామాల్ని చూస్తే.. పాకిస్థాన్ మాజీ ప్రధాని.. గడిచిన కొంతకాలంగా జైల్లో మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## తమ్ముళ్ల ముళ్లు !

గాలిస్తున్నారు. తద్వారా బలమైన అంకిత భావం ఉన్న నాయకులను.. ప్రోత్సహించాలని చంద్రబాబు లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇదే కొంతమంది నాయకులకు నచ్చటం లేదు. ఎందుకంటే పదవులు ఆశించిన వారు చాలామంది ఉన్నారు. కానీ ఉన్న పదవులు కొద్దిగానే ఉన్నాయి. పైగా మిత్రపక్షాలు కూడా కొన్ని కోరుతున్నాయి. దీంతో తక్కువ సంఖ్యలో ఉన్న పదవులను ఎక్కువ మందికి అందించడం చంద్రబాబుకు కూడా ఇబ్బందికరమైన పరిస్థితి. ఈ నేపథ్యంలో కొంతమంది నాయకులు %-%మైండ్ గేమ్%-%కు తెర తీశారు. అంటే చంద్రబాబు ఎంపిక చేసుకున్న వాళ్లకే ఇచ్చేస్తారని, ఎవరినీ గుర్తించరని, ఇది కేవలం డబ్బా మాత్రమేనని పైకి ప్రచారం చేస్తున్నారని క్షేత్రస్థాయిలో ఏం చెప్పినా.. చంద్రబాబు వినరని ఇట్లా వ్యతిరేక ప్రచారాన్ని సోషల్ మీడియాలో జోరుగా కొనసాగిస్తున్నారు. తద్వారా చంద్రబాబును ఒత్తిడికి గురి చేస్తున్నారు. తద్వారా తమ ఆశయాన్ని సాధించాలని తామనుకున్న పదవులను దక్కించుకోవాలని కొందరు నాయకులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. ఇది పార్టీకి కానీ, క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు కానీ మంచిది కాదనే విషయం అందరికీ తెలిసిందే. నిజానికి పార్టీ కోసం పనిచేసిన వాళ్ళు ఉన్నారు. అదే సమయంలో కేవలం మీడియా ముందుకు వచ్చి నాలుగు తిట్లు తిట్టి.. జగన్ పై బండ బూతులు తిట్టేసి వెళ్లిపోయి తమ సొంత పనులు చేసుకునే వాళ్ళు ఉన్నారు. అలాగే ఇంట్లో నుంచి బయటికి రాకుండా పోలీసులు గృహ నిర్బంధం చేశారని, అందుకే తమ ఇంట్లో ఉండిపోయామని అందుకే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనలేక పోతున్నామని చెప్పిన నాయకులు కూడా ఉన్నారు. కానీ, ఇప్పుడు పదవుల విషయం వచ్చేసరికి వీరంతా మేమంటే మేమే నంటూ ముందుకు వస్తున్నారు. కానీ ఇట్లాంటి వారిని కట్టడం చేసేందుకు, నాటకాలు ఆడే నాయకులను ఏరేసేందుకు చంద్రబాబు చాలా వ్యూహాత్మకంగా కేడర్ నుంచే సమాచారాన్ని సేకరిస్తున్నారు. ఇదే ఇప్పుడు పదవులు ఆశిస్తున్న నాయకులకు కంటగింపుగా మారింది. దీంతో చంద్రబాబును టార్గెట్ చేస్తూ నేరుగా సోషల్ మీడియాలో తమ చేతికి మట్టంటకుండా కామెంట్లు చేయిస్తున్నారని ప్రచారం జోరుగా జరుగుతోంది. మరి దీనిని చంద్రబాబు కట్టడి చేసి అసలైన నాయకులకు మేలు చేస్తారా లేదా అనేది చూడాలి. ఏదేమైనా చంద్రబాబునే టార్గెట్ చేసేటటువంటి నాయకులు ఉన్నారంటే ముమ్మందు పరిస్థితి ఏంటి అనేది ఒకసారి అంతర్మథనం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## స్వస్తి పలకాలి !

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు ... ఈ కాళ్లకు దండం పెట్టే సంస్కృతిపై స్పందించారు. ఈ సందర్భంగా ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇందులో భాగంగా... రాజకీయాల్లో పాదాభివందనాలు చేస్తూ అడుగులకు మడుగులొత్తే సంస్కృతికి తెరదించాలని నిర్ణయించారు. ఈ మేరకు పార్టీ నేతలకు కీలక సూచన చేశారు. ఇదే సమయంలో తాను కూడా ఇకపై దీన్ని పాటిస్తానని ప్రకటించారు. %నాశ్రీంశీ =ఘుం% - వాట్సప్ లో కొత్త ఫీచర్.. వాయిస్ మెసేజ్ వినే పనేలేదు! అవును... శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు కాసేపు చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... కాళ్లకు దండం పెట్టే సంస్కృతి వీడాలని నేతలకు సూచించారు. ఇకపై ఎవరైనా తన కాళ్లకు దండం పెడితే.. వారి కాళ్లకు తాను కూడా దండం పెడతానంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఒక్కసారిగా ఈ విషయం వైరల్ గా మారింది. ఈ సందర్భంగా స్పందించిన బాబు... జన్మనిచ్చిన తల్లితండ్రులు, భగవంతుడి కాళ్లకు మాత్రమే దండం పెట్టాలి తప్ప రాజకీయ నాయకులకు కాదని చంద్రబాబు తేల్చి చెప్పారు. నాయకుల కాళ్లకు దండాలు పెట్టి ఎవరూ తమ గౌరవాన్ని తగ్గించుకోవద్దని సూచించారు. ఈ క్రమంలోనే రాజకీయ నాయకుల కాళ్లకు ప్రజలు, పార్టీ శ్రేణులు దండం పెట్టొద్దని ప్రజలు, పార్టీ శ్రేణులకు దండం పెట్టొద్దనే సంస్కృతి తన నుంచి స్టార్ట్ చేస్తున్నట్లు బాబు తెలిపారు.

## బీజేపీకి షాక్ ?

ఇదే కావడంతో దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఈ సమయంలో ఉదయం 8 గంటల నుంచి ఎలువడుతున్న ఫలితాలు ఆసక్తిగా మారాయి. ఇందులో భాగంగా 13 అసెంబ్లీ స్థానాలకు గానూ 11 చోట్ల ఇండియా కూటమి అభ్యర్థుల హవా కొనసాగుతోంది. మిగిలిన రెండు చోట్ల మాత్రమే ఎన్డీయే అభ్యర్థులు ఆధిక్యంలో ఉన్నారు. ఇప్పటివరకూ వెలువడిన ఫలితాల ప్రకారం... పంజాబ్ లోని జలంధర్ స్థానంలో ఆం ఆద్మీ పార్టీ అభ్యర్థి మోహిందర్ భగత్ విజయం సాధించారు. తన సమీప బీజేపీ అభ్యర్థి షీతల్ పై 37 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇదే సమయంలో... పశ్చిమ బెంగాల్ లోని మానక్ తలా, బాగ్దా, రాయ్ గంజ్, రాణాఘాట్... ఈ నాలుగు స్థానాల్లోనూ టీఎంసీ అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అదేవిధంగా హిమాచల్ ప్రదేశ్ లోని దేహ్రాలో కాంగ్రెస్ అభ్యర్థి కమలేశ్ ఠాకుర్ ముందంజలో ఉన్నారు. నాలాగఢ్ స్థానంలోనూ కాంగ్రెస్ అభ్యర్థి ఆధిక్యంలో కొనసాగుతుండగా.. హమీర్ పుర్ లో మాత్రం బీజేపీ నేత ముందంజలో ఉన్నారు. ఇక మధ్యప్రదేశ్ లోని అమర్ వాడా లో కాంగ్రెస్ అభ్యర్థి, తమిళనాడులోని విక్రావండిలో డీఎంకే నేత అన్నియుర్ శివ ముందంజలో ఉన్నారు. ఉత్తరాఖండ్ లోని బద్రీనాథ్, మంగలౌర్.. రెండు స్థానాల్లోనూ కాంగ్రెస్ నేతలే ఆధిక్యంలో కొనసాగుతున్నారు. ఈ విధంగా 13 స్థానాల్లోనూ 11 స్థానాల్లో ఇండియా కూటమి అభ్యర్థులు ముందంజలో ఉండగా... 2 స్థానాల్లో మాత్రమే ఎన్డీయే అభ్యర్థులు ముందంజలో ఉన్నారు. కాగా... వెస్ట్ బెంగాల్ లో నాలుగు.. హిమాచల్ ప్రదేశ్ లో మూడు.. ఉత్తరాఖండ్ లో రెండు.. తమిళనాడు, బీహార్, మధ్యప్రదేశ్, పంజాబ్ లలో ఒక్కో స్థానానికి జూలై 10న ఉప ఎన్నిక పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. ఇందులో నాలుగు రాష్ట్రాల్లో ఇండియా కూటమి అధికారంలో ఉండగా.. మరో మూడు చోట్ల ఎన్డీయే ప్రభుత్వం ఉంది.

## అందరి చూపూ నితీష్ మీదేనా ?



**పాట్నా :** ఉత్తరాన కొత్త మార్పు రాజకీయంగా కనిపిస్తోంది. అది లోక్ సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం అయింది. అది నికరం కాదు అనుకుంటే తాజాగా వచ్చిన ఉప ఎన్నికల ఫలితాలతోనూ మరోమారు రుజువు అయింది. మొత్తం 13 అసెంబ్లీ స్థానాలకు వివిధ రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క సీటుని మాత్రమే ఎన్డీయే గెలుచుకోవడం మిగిలిన 12 ఇండియా కూటమి పరం కావడం అంటే మూడోసారి ఏర్పాటు అయిన మోడీ సర్కార్ కి ఆదిలోనే హంస పాదు లాంటి పరిణామం అని అంటున్నారు. బీహార్ లో చూసుకున్నా ఎన్డీయే ఓటమి పాలు అయింది. అక్కడ జేడీయూతో బీజేపీ ఘట్ బంధన్ కొనసాగుతోంది. రూపాలి అసెంబ్లీకి ఉప ఎన్నిక జరిగితే ఇండిపెండెంట్ అభ్యర్థి విజయం సాధించారు. అంటే ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగానే జనాలు అక్కడ ఓటేశారు అని అర్ధం అవుతోంది అంటున్నారు. 2025 నవంబర్ లో బీహార్ లో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో అధికార పార్టీ నిలబెట్టిన అభ్యర్థి ఓటమి పాలు కావడం అంటే ఎదురుగాలి వీస్తున్నట్లుగానే భావించాల్సి ఉంటుందని అంటున్నారు. బీహార్ లోని రూపాలి అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికల్లో జేడీయూకి చెందిన కళాధర్ ప్రసాద్ మండల్ ని స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శంకర్ సింగ్ ఎనిమిది వేల పై చిలుకు ఓట్ల తేడాతో ఓడించారు. ఇక్కడ ఆర్జేడీ అభ్యర్థిగా బీమా భారతి పోటీ చేసినా ఓటమి పాలు అయ్యారు. నిజానికి ఆమె రూపాలీకి సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆమెనే తిరిగి ఆర్జేడీ అభ్యర్థిగా ఉప ఎన్నికల్లో పోటీకి లాలూ పార్టీ దించింది. ఇక జేడీయూ నుంచి కళాధర్ ప్రసాద్ మండల్ పోటీ చేయగా ఇండిపెండెంట్ ఈ సీటుని కొట్టుకుని పోయారు. ఇక్కడ జేడీయూకే నష్టం జరిగింది అని చెప్పాలి. బలమైన సీటులో ఉప ఎన్నిక జరిగితే పోయింది. పైగా సిట్టింగ్ ఎమ్మెల్యే జేడీయూకు చెందిన వారు. దాంతో ఈ సీటుని నిలబెట్టుకో లేకపోవడం అంటే బీహార్ లో రాజకీయ మార్పునకు ఇది నిదర్శనమా అన్న చర్చ సాగుతోంది. ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్న క్రమంలో ఈ ఉప ఎన్నిక ఫలితం జేడీయూ బీజేపీ కూటమికి ఇబ్బందికరమే అని అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో జాతీయ స్థాయిలో ఇండియా కూటమికి బలంగా గాలి వీచడం కూడా గమనించాల్సి ఉంది. మరి రాజకీయంగా ఉద్దండుడు అయిన బీహార్ సీఎం నితీష్ కుమార్ ఈ పరిణామాలను భవిష్యత్తులో జరిగే రాజకీయ మార్పులను అంచనా వేయకుండా ఉంటారా అన్నదే చర్చ. ఇప్పటికే ఆయన ప్రత్యేక హెూదా బీహార్ కి ఇవ్వాలీ అని డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఇపుడు జాతీయ స్థాయిలో గాలి మార్పుని చూసిన మీదట ఆయన తన స్వరాన్ని మరింతగా పెంచవచ్చు అని అంటున్నారు. అది కేంద్రంలో ఎన్డీయేని నడుపుతున్న పెద్దలకు ఇరకాటమే అని అంటున్నారు. మరో వైపు ఇండియా కూటమి నేతలు ఫుల్ జోష్ లో ఉన్నారు. మోడీ సర్కార్ అస్థిరంగా ఉందని ఈ ఫలితాలతో మరింతగా డీలా పడుతుందని కూడా అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు నితీష్ కుమార్ రాజకీయంగా ఏమైనా సంచలన నిర్ణయాలు తీసుకుంటారా అన్న చర్చ కూడా సాగుతోంది. అయితే మరో ఏడాదిలో అసెంబ్లీ ఎన్నికలు ఉన్నాయి కాబట్టి అప్పటి వరకూ ఆగి ఆయన ఆ ఫలితాలను చూసిన మీదటనే తన వ్యూహాలకు పదును పెట్టవచ్చు అన్నది మరో చర్చగా ఉంది. ఏది ఏమైనా 2025 నవంబర్ తరువాత జాతీయ స్థాయిలో కీలకమైన సంచలనమైన మార్పులు సంభవించినా ఆశ్చర్యం లేదు అని అంటున్నారు. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## గులాబీ కారుకు మరో దెబ్బ !

పరిధిలోని మరో బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ (శేరిలింగంపల్లి) కాంగ్రెస్ గూటికి వెళ్లిపోయారు. శనివారం ఉదయం కుకట్ పల్లిలోని తన నివాసం నుంచి పెద్ద ఎత్తున అభిమానులతో పాటు తన నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లను కలుపుకొని మరీ ముఖ్యమంత్రి రేవంత్ ఇంటికి వెళ్లారు. కాంగ్రెస్ పార్టీలోకి గాంధీ ఎంట్రీ ఇవ్వటం ద్వారా గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ నిర్వహిస్తున్న 'ఆపరేషన్ క్లీన్' కీలక మలుపు తిరిగినట్లుగా చెబుతున్నారు. గ్రేటర్ పరిధిలోని మజ్లిస్ ఎమ్మెల్యేలతో పాటు.. బీజేపీకి చెందిన ఒక్క ఎమ్మెల్యే మినహాయిస్తే మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న సంగతి తెలిసిందే. ఒక విధంగా చెప్పాలంటే గత ఏడాది చివర్లో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు దక్కిన గుప్పెడు ఎమ్మెల్యేల్లో అత్యధికులు గ్రేటర్ పరిధిలో గెలిచిన వారే. లోక్ సభ ఎన్నికలకు ముందుగా ఖైరతాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ లో చేరటం.. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగి ఓటమి పాలు కావటం తెలిసిందే. నగరానికి చెందిన కంట్ న్మెంట్ కు జరిగిన ఉప ఎన్నికల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి శ్రీగణేశ్ విజయం సాధించారు. దీంతో.. గ్రేటర్ పరిధిలో ఇద్దరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కు చెందిన వారుగా మారారు. గడిచిన రెండు రోజుల్లో ఇద్దరు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ గూటికి వచ్చేయటంతో.. గ్రేటర్ పరిధిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల సంఖ్య నాలుగుకు చేరుకున్నట్లైంది. రానున్న కొద్ది రోజుల్లో మరో ఆరుగురు వరకు వెళ్లే అవకాశం ఉందంటున్నారు. ఏమైనా.. వరుస షాకులతో గులాబీ కారుకు దిమ్మ తిరిగిపోతుందన్న మాట బలంగా వినిపిస్తోంది.

## జగన్ ప్రజాదర్బార్ !

జగన్.. ప్రజాదర్బార్ నిర్వహించనున్నట్టు పార్టీ వర్గాలు తాజాగా ప్రకటించాయి. ఈ ప్రజాదర్బార్‌కు ప్రజలు ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఎవరైనా సరే తమ సమస్యలతో రావచ్చని.. జగన్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించనున్నారని తెలపారు. వాస్తవానికి.. అధికారంలో ఉన్నప్పుడు.. ప్రజలకు జగన్ అందుబాటులో లేకుండా పోయిన విషయం తెలిసిందే. ఎక్కడికి వెళ్లినా పరదాలు కట్టుకుని.. వెళ్లారు. ఎక్కడికి వెళ్లినా.. చెట్లు నరికేయించారు. నిజానికి ప్రధాని వస్తుంటేనే.. చెట్లు నరికే సంస్కృతి ఈ దేశంలో ఎప్పుడూలేదు. గతంలో సోనియా గాంధీ పర్యటనప్పుడు అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పరదాలు కట్టి తీసుకువెళ్లారు. దీనిపై అప్పట్లో విమర్శలు రావడంతో వెనక్కి తగ్గారు. కానీ, ఆయన తనయుడిగా.. రాజ్యపాలన చేస్తున్నానని చెప్పిన జగన్ మాత్రం ప్రజలకు చేరువ కాలేకపోయారు. పరదాలుకట్టుకుని తిరిగారు. ఇప్పుడు అధికారం పోయిన తర్వాత.. ప్రతిపక్ష హెూదా కూడా దక్కక పోయాక.. ఆయనకు ప్రజలు గుర్తుకు వచ్చారు. పోనీ.. ఇప్పుడైనా మంచిదే అనుకుందాం. కానీ, ఐదేళ్లు చేష్టలుడిగి చూసిన తర్వాత.. ఇప్పుడు ఏ సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేస్తారో వైసీపీకే తెలియని పరిస్థితి నెలకొంది. ఎందుకంటే.. అసలు సమస్యల్లో ఉన్నది వైసీపీనే. ఇప్పుడు నిజానికి జగన్ నిర్వహించాల్సింది.. వైసీపీ దర్బార్. తద్వారా నాయకులను లైన్‌లోపెట్టడం.. నోరేసుకుని పడిపోయివారిని కంట్రోల్ చేయడం. ఇది వదిలేసి.. ఇప్పుడు మళ్లీ ప్రజాదర్బార్ అంటూ.. ముందుకు వచ్చినా.. ఏమేరకు ప్రజలు ఆయనను సంప్రదిస్తారో చూడాలి.

## ఐఏఎస్ ఆఫీసర్

మీద వచ్చినన్ని విమర్శలు ఇంకెవరి మీదా రాలేదనే చెప్పాలి. అయితే.. అదంతా ఆయన సమర్థత తమకెక్కడ ఇబ్బందులకు గురి చేస్తుందన్న ముందస్తు జాగ్రత్తల్లో అదే పనిగా టార్గెట్ చేసేవారు. పార్ట్ టైం పొలిటిషియన్ అంటూ విరుచుకుపడేవారు. కానీ.. ఎప్పుడైతే చేతికి అధికారం వచ్చిందో.. ఆ క్షణం నుంచి పవన్ పడుతున్న శ్రమను చూశాక.. అసలు రాజకీయ నాయకుడు ఎంతలా పని చేయాలన్న విషయం చాలామందికి అర్థమవుతోంది. పవన్ పడుతున్న కష్టం మిగిలిన మంత్రులకు సైతం విస్మయానికి గురి చేస్తోంది. తక్కువ కాలంలో ఆయన తన శాఖలకు చెందిన అధికారులతో నిర్వహిస్తున్న వరుస రివ్యూలు సమస్యల మీద అవగాహనతో పాటు.. వాటిని పరిష్కరించేందుకు చేపట్టాల్సిన చర్యల మీద ఒక యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు. ఈ క్రమంలో తనకంటూ ప్రత్యేకమైన టీం కోసం ఆలోచించిన పవన్.. కేరళలో పని చేస్తున్న యువ ఐఏఎస్ అధికారి క్రిష్ణ తేజను ఎంపిక చేసుకోవటం తెలిసిందే. నిజాయితీగా.. ముక్కుసూటిగా వ్యవహరించటంతో పాటు పని రాక్షసుడిగా పేరున్న ఆ అధికారిని తన టీంలోకి తెచ్చు కోవాలని భావించిన పవన్ అందుకు తగ్గట్లే ప్రయత్నం చేశారు. తెలుగువాడైన క్రిష్ణ తేజను కేరళ నుంచి డిప్యుటేషన్ మీద ఏపీకి పంపేందుకు అక్కడి ప్రభుత్వం ఓకే చెప్పటమే కాదు.. తాజాగా కేంద్ర ప్రభుత్వం (డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం) కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. ఏరికోరి మరీ.. సమర్థుడైన అధికారిని ఏపీకి తెస్తున్న పవన్ రాబోయే రోజుల్లో మరింత వేగంగా పనులు చేయటం ఖాయమంటున్నారు. మొత్తంగా చూస్తే.. తాను చేపట్టిన మంత్రిత్వ శాఖలకు సంబంధించి తన మార్క్ వేయాలని తపిస్తున్న పవన్.. రోజులో అత్యధిక సమయాన్ని ప్రజాసేవకే వినియోగిస్తుండటం ఆసక్తికరంగా మారింది. తాను పని చేయటమే కాదు.. తాను తీసుకున్న నిర్ణయాల్ని అంతే శ్రద్ధతో అమలు చేసే అధికారులను ఏరికోరి తెచ్చుకుంటున్న పవన్ మరెంతలా దూసుకెళతారో చూడాలి.

## వందేళ్ల ఆరెస్సెస్ !

చూస్తే దేశానికి స్వాతంత్రం లభించడానికి 22 ఏళ్ల ముందు ఏర్పాటు అయిన ఆరెస్సెస్ దేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి నాళ్ళ నుంచి దేశంలో అత్యధిక వర్గంగా ఉన్న హిందువుల కోసం పనిచేస్తూ వస్తోందని అంటారు. అయితే ఈ ప్రపంచంలో హిందువులకు నివాస యోగ్యమైనది వారు ఉండగలిగేది ఏకైక దేశం భారత్ తప్ప మరోటి కాదు అన్నది ఆరెస్సెస్ భావనగా కూడా చెబుతారు. ఆరెస్సెస్ హిందూ రాష్ట్రం అన్నది గతంలో ఎక్కడైనా మాట్లాడి ఉండొచ్చేమో కానీ ఇటీవల కాలంలో ఆ ప్రస్తావన తేవడం లేదు. కానీ వామపక్షాలు మాత్రం ఆరెస్సెస్ గురించి మాట్లాడుతూ బీజేపీ చేయబోయే కార్యక్రమాలు గురించి కూడా చెబుతూ ఉంటారు. విజయవాడలో తాజాగా జరిగిన సీపీఎం విస్తృత స్థాయి సమావేశంలో ఆ పార్టీ నేతలు మాట్లాడుతూ 2025 నాటికి ఈ దేశాన్ని హిందూ రష్ట్రంగా మార్చాలన్నదే బీజేపీ అజెండా అని ఆరోపిస్తున్నారు. సీపీఎం పొలిట్ బ్యూరో మెంబర్ ఎం ఏ బేబీ మాట్లాడుతూ హిందూ రాష్ట్రం అన్న ఆలోచనలు ఆరెస్సెస్ లో ఉన్నాయని వాటిని సాకారం చేసే పనిలో బీజేపీ ఉందని అంటున్నారు. అందుకు తగిన కార్యాచరణను సిద్ధం చేస్తున్నారని 2025 నాటికి ఆరెస్సెస్ వందేళ్ల మైలు రాయిని దాటిన వేళ బీజేపీ భారత్ ని అఖండ హిందూ దేశంగా మారుస్తుందని సంచనల కామెంట్స్ చేశారు. బీజేపీ 2024 ఎన్నికలను కేవలం మత రాజ్య నిర్మాణం కోసమే ఉపయోగించుకోవాలని చూసింది అని అన్నారు. అయినా ఆ పార్టీకి పూర్తి స్థాయి మెజారిటీని ప్రజలు ఇవ్వలేదని అన్నారు. మరో వైపు విపక్ష కూటమిలో అనైక్యత బీజేపీకి కలసి వస్తోందని సీపీఎం నేతలు అంటున్నారు. ఆప్ కాంగ్రెస్ ల మధ్య కూర్చుని మాట్లాడుకునే అవకాశాలు లేవని అలాగే ఇతర విపక్షల మధ్య ఎందుకో గ్యాప్ కనిపిస్తోందని అంటున్నారు. ఈ రకమైన వాటిని బీజేపీ అడ్వాంటేజ్ గా మార్చుకుంటోందని అన్నారు. ఇవన్నీ పక్కన పెడితే కేంద్రంలో సొంతంగా మెజారిటీ సాధించలేని బీజేపీ హిందూత్వ దేశంగా మారుస్తుందని అనుకోవడం సాధ్యమేనా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. అలాగే బీజేపీకి మద్దతు ఇస్తున్న టీడీపీ జేడీయూలు సెక్యూలర్ భావ జాలం కలిగినవి. అందువల్ల ఆ పార్టీలు ఊరుకోవు అన్న మాట ఉంది. ఏది ఏమైనా ఆరెస్సెస్ ఒక మైలు రాయిని అందులో శతాబ్దిని దాటుతున్న నేపథ్యంలో దేశంలో ఏమైనా సంచలనలు నమోదు అవుతాయా అంటే ఏడాది పాటు వేచి చూడాల్సిందే అని అంటున్నారు.

## సంక్షోభంలో వైసీపీ !

చూయిస్తున్నట్లు వస్తున్న వార్తలు వైసీపీలో కలకలం రేపుతున్నాయి. గత నెల రోజులుగా జరుగుతున్న పరిణామాలు దీనికి బలం చేకూరుస్తున్నాయి. కడపకు చెందిన శాసనమండలి సభ్యురాలు, మండలి వైస్ ఛైర్‌పర్సన్ జకియా ఖానమ్ టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపుతుండడం వైసీపీలో ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతున్నది. తనకు వైసీపీలో

## ఏపీలో మహిళలకు మరో గుడ్ న్యూస్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఎన్నికల సమయంలో ఇచ్చిన ఒక్కో హామీని ఆంధ్రప్రదేశ్ లో కొత్తగా కొలువుదీరిన కూటమి ప్రభుత్వం నెరవేరుస్తూ వస్తోంది. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రియారిటీ బేస్డ్ గా ఒక్కొక్కటీ చేసుకుంటూ వస్తోందని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే పలు పథకాలు అమలు చేసిన కూటమి ప్రభుత్వం మహిళలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది. అవును... ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి నెల రోజుల్లోపే పలు సంక్షేమ కార్యక్రమాలు అమలుచేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే పెన్షన్ పెంచి అందించగా.. మెగా డీఎస్సీ, అన్న క్యాంటీలు, ఉచిత ఇసుక పథకాలు ముందుకు కదిలాయి. ఇదే సమయంలో తల్లికి వందనం పథకానికి సంబంధించిన జీవో విడుదలవ్వగా.. త్వరలో మార్గదర్శకాలు విడుదల కాబోతున్నాయి. త్వరలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం హామీ కూడా నెరవేర్చే అవాకాలున్నాయని అంటున్నారు. ఇటీవల తెలంగాణ సీఎంతో భేటీ అయిన సమయంలో.. ఆ రాష్ట్రంలో ఇప్పటికే అమలవుతున్న ఈ పథకం గురించి బాబు చర్చించారని అంటున్నారు. ఈ నేపథ్యంలో మహిళలకు తాజాగా మరో గుడ్ న్యూస్ చెప్పారు చంద్రబాబు. ఇది డ్వాక్రా మహిళలకు కావడం గమనార్హం! అవును... ఏపీలో చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. వాటిలో కొన్ని కొత్త పథకాలు కాగా.. మరికొన్ని పథకాలు టీడీపీ రూలింగ్ లో ఉన్నప్పుడు ఇంతక ముందు అమలుచేసినవే! ఈ పథకాల అమలుల్లో సాధ్యాసాధ్యాలను అధికారులు సమీక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా మహిళలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేయబోతున్నారని తెలుస్తోంది. ఇందులో భాగంగా... వడ్డీ లేకుండా రూ.10 లక్షల రుణాన్ని మహిళలకు మంజూరు చేయబోతున్నారు. డ్వాక్రా సంఘాల్లోని మహిళలకే ఈ రుణాన్ని అందజేయనున్నారు. ఈ క్రమంలో వడ్డీ కింద ఒక్క రూపాయి కూడా చెల్లించాల్సిన అవసరం లేదు. ఆర్థికంగా మహిళలు ఎదిగేందుకు ఇది ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కాగా.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీలో మహిళలకు మరో పథకం కూడా సిద్ధంగా ఉన్న సంగతి తెలిసిందే! ఇందులో భాగంగా 'ఆడబిడ్డ' పథకం కింద 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల వయసులోపు మహిళలకు నెలకు రూ.1500 త్వరలో అందించబోతోందని తెలుస్తోంది. బాబు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొన్న సూపర్ సిక్స్ పథకాల్లో ఇది ఒకటి.

విలువలేదని, పార్టీలో గత ఐదేళ్లలో తమను పట్టించుకోలేదని, తాను టీడీపీలో చేరేందుకు అవకాశం ఇవ్వాలని ఏకంగా మైనారిటీ వ్యవహారాల శాఖా మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ను కలిసి చెప్పడం చర్చకు తెరలేపింది. ఆమెతో పాటు గతంలో టీడీపీలో ఉండి వైసీపీలో చేరిన ఎమ్మెల్సీ పోతుల సునీత కూడా తిరిగి సొంతగూటికి చేరాలని ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. జకియాతో పాటు దాదాపు 5 నుండి ఆరుగురు ఎమ్మెల్సీలు టీడీపీలో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నారని సమాచారం. ఏపీ శాసనమండలిలో 58 మంది సభ్యులకు గాను వైసీపీకి 30 మంది, టీడీపీకి 9, జనసేనకు 1, పీడీఎఫ్ కు 2, ఇండిపెండెంట్లు 4, నామినేటెడ్ సభ్యులు 8 మంది ఉన్నారు. మరో నలుగురు వైసీపీని వీడడంతో అనర్హత వేటు వేశారు. అయితే గత ప్రభుత్వంలో టీడీపీ వారిని ఇబ్బందులు పెట్టిన వారిని పార్టీలోకి చేర్చుకోవద్దని, మిగిలిన వారి గురించి ఆలోచిద్దామని చంద్రబాబు అన్నట్లు సమాచారం. ఒక్కసారి చంద్రబాబు నుండి గ్రీన్ సిగ్నల్ వస్తే వైసీపీ నుండి చేరికలకు వరస కడతారని అంటున్నారు.

## అవంతి వైసీపీని వీడనున్నారా ?

జిల్లాలో అనేక చోట్ల ఉన్నాయి. వైసీపీ అధికారం నుంచి దిగిపోవడంతో తన వ్యాపారాల కోసం అయినా ఆయన పార్టీ మారుతారు అని పుకార్లు షికారు చేస్తున్నాయి. అవంతి అయితే టీడీపీలో చేరాలని చూస్తున్నట్లుగా చెబుతున్నారు. ఆయన 2014లో టీడీపీ నుంచి అనకాపల్లి ఎంపీగా గెలిచారు. 2019 ఎన్నికల ముందు వైసీపీలో చేరి భీమిలీ నుంచి గెలిచి మంత్రి అయ్యారు. మూడేళ్ళ పాటు ఆయన మంత్రిగా ఉన్నారు. ఆయన హయాంలోనే రుషికొండ మీద టూరిజం రిసార్ట్స్ ని కూల్చేసి ప్యాలెస్ ని నిర్మించే కార్యక్రమాలు జరిగాయి. ఇవన్నీ పక్కన పెడితే అవంతి శ్రీనివాస్ తెలుగుదేశం వైపు చూస్తున్నా ఆ పార్టీ నేతలు అయితే ఆయనను చేర్చుకోవడానికి సుముఖంగా లేరని అంటున్నారు. భీమిలీ ఎమ్మెల్యేగా గంటా శ్రీనివాసరావు ఉన్నారు. ఆయనకు అవంతి తో విభేదాలు ఉన్నాయి. దాంతో పాటు ఆయన చేరిక వల్ల ఉపయోగమేంటి అన్న చర్చ కూడా ఉందని అంటున్నారు. దాంతో టీడీపీ కాకపోతే జనసేనలోనైనా చేరాలని అవంతి చూస్తున్నట్లుగా చెబుతున్నారు. అయితే గతంలో పవన్ కళ్యాణ్ అవంతి బంతి పూబంతి చామంతి అని సెటైర్లు వేసిన సందర్భాన్ని గుర్తు చేసుకుంటున్నారు. అంతే కాదు మంత్రిగా ఉన్న టైం లో పవన్ మీద అవంతి తీవ్ర స్థాయిలో చేసిన విమర్శలను వారు గుర్తు చేసుకుంటూ అవంతిని వద్దే వద్దు అంటున్నారు. జనసేన కూడా ఆయనను చేర్చుకోదనే అంటున్నారు. నిజానికి ప్రజారాజ్యం నుంచే అవంతి తన రాజకీయ అరంగేట్రాన్ని స్టార్ట్ చేశారు. ఆ తరువాత ఆయన జనసేన వైపు రాలేదు అన్న బాధ అప్పట్లో ఉంది. ఇపుడు ఓడిపోయారు కాబట్టి వస్తానంటే తీసుకునే సమస్య లేదని అంటున్నారు. దీంతో బీజేపీలో చేరినా చేరవచ్చు అని అంటున్నారు. బీజేపీకి నాయకుల కొరత ఉంది. దాంతో పాటు అవంతిని చేర్చుకునే వీలు ఉందని అంటున్నారు. అయితే ఇవన్నీ ప్రస్తుతానికి ప్రచారంగానే ఉన్నాయి. కానీ అవంతి మాత్రం వైసీపీలో కొనసాగేది లేదు అన్నది పెద్ద ఎత్తున అంతా అనుకుంటున్నారు. ఆయన వైసీపీకి దూరం పాటిస్తున్నారు అని అంటున్నారు. సో అవంతి రూట్ ఎటూ అన్నది మాత్రం అంతా ఆలోచిస్తున్న విషయంగా ఉంది.

## పాక్‌లో ఇమ్రాన్ 'గెలుపు'..!

ఉంటున్న ఇమ్రాన్ ఖాన్ కు తాజాగా ఊరట కలిగించే భారీ విజయం లభించింది. రిజర్వ్ సీట్లకు ఆయన పార్టీ (పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్)కి అర్హత ఉందంటూ పాక్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కాజీ ఫైజ్ ఈసా ఆధ్వర్యంలోని 13 మంది సభ్యులున్న ధర్మాసనం కీలక తీర్పును ఇచ్చింది. దీంతో.. పార్లమెంటు.. ప్రొవిన్షియల్ అసెంబ్లీలలో ఇమ్రాన్ కు చెందిన పాకిస్థాన్ తెహ్రీకే ఇన్సాఫ్ పార్టీకి రిజర్వ్ సీట్లు కేటాయించకూడదంటూ పాకిస్థాన్ ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాన్ని తప్పు పట్టింది. ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధంగా పేర్కొంది. దీంతో సున్నీ ఇత్తిహాద్ కౌన్సిల్ వేసిన పిటిషన్ కు అనుకూలంగా తీర్పును ఇచ్చింది. ఈ మొత్తం వ్యవహారం ఈ ఏడాది ఫిబ్రవరి 8న ఆ దేశ ఎన్నికల కమిషన్ తీసుకున్న సంచలన నిర్ణయంతో మొదలైంది. సార్వత్రిక ఎన్నికల్లో ఇమ్రాన్ పార్టీ గుర్తు అయిన బ్యాట్ పై ఎన్నికల కమిషన్ నిషేధాన్ని విధించింది. దీంతో.. ఎన్నికల్లో పోటీ చేసే అర్హతను ఆయన పార్టీ కోల్పోయింది. దీంతో.. ఇమ్రాన్ మద్దతుదారులు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేసి ఎన్నికల్లో విజయం సాధించారు. ఆ తర్వాత "సున్నీ ఇత్తిహా కౌన్సిల్" పేరుతో ఒక కూటమిగా ఏర్పాడ్డారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇక్కడే అసలు వివాదం మొదలైంది. ఈ కూటమికి పార్లమెంటు.. ప్రొవిన్షియల్ అసెంబ్లీల్లో దామాషా పద్ధతిలో రాజకీయ పార్టీలకు విధిగా ఇవ్వాల్సిన రిజర్వుడు సీట్లను ఇవ్వలేదు. దీనికి రిజర్వ్ సీట్లు పొందే అర్హత లేదని ఆ దేశ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో.. న్యాయపోరాటానికి దిగారు ఇమ్రాన్ మద్దతుదారులు. తాజాగా అక్కడి సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఇమ్రాన్ మద్దతుదారులు రిజర్వుడు సీట్లను సొంతం చేసుకొని పార్లమెంటు.. ప్రొవిన్షియల్ అసెంబ్లీలోకి అడుగు పెట్టనున్నారు. ఈ మొత్తం ఎపిసోడ్ పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ సర్కారుకు పెద్ద ఎదురుదెబ్బగా చెప్పక తప్పదు. అదే సమయంలో గడిచిన కొంతకాలంగా అదే పనిగా ఎదురుదెబ్బలు తింటున్న ఇమ్రాన్ కు కాస్తంత ఊరట కలిగించేదిగా చెప్పాలి.

## ఎడిటర్ వాయిస్

# 'ఉక్కు' ప్రభుత్వ రంగమే

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ప్రశ్నే లేదని విశాఖ పర్యటనకు వచ్చిన కేంద్ర ఉక్కు శాఖామాత్యులు హెచ్‌డి కుమారస్వామి మీడియా సమావేశంలో పేర్కొనడం సంతోషకరమే! అయితే వెనువెంటనే ఆయన 'ప్రధాని అనుమతి లేకుండా ఈ విషయం నేను చెప్పలేను.. ఇక్కడి స్థితిగతులను ఆయనకు నివేదించి, ఈ కర్మాగారాన్ని ఎలా పునరుద్ధరించాలన్నది వివరించవలసి వుంద'ని అన్నారు. అంటే 'విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు' అని నినదించి 32 మంది యువ కిశోరాల ప్రాణ త్యాగంతో సాధించుకున్న స్టీల్ ప్లాంట్ ప్రైవేటుపరం కాకుండా ఉండాలంటే ప్రధాని విస్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. దాన్ని కేంద్ర కేబినెట్ ఆమోదించాలి. ఇదీ జరగాల్సిన ప్రక్రియ. అదే రోజున విశాఖ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎలాగైనా ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకుంటాం%ఔ%అన్నారు కానీ ప్రైవేటుపరం కానివ్వం అని స్పష్టంగా పేర్కొనలేదు. గతంలో వాజ్‌పేయి ప్రభుత్వం కూడా ప్రైవేటీకరణ ప్రయత్నాలు చేస్తే అప్పుడు దాన్ని నిలువరించి ఉక్కు ఫ్యాక్టరీకి మేలు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించామని చంద్రబాబు చెబుతూ వచ్చారు. గురువారం కూడా ఆ విషయాన్ని గుర్తు చేశారు కానీ ఇప్పుడు 'ఉక్కు'ను కాపాడుకోవడం అన్నారు తప్ప ప్రైవేటు కానివ్వం అని లేదా ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా చూస్తాం అని స్పష్టంగా చెప్పకపోవడం సందేహాలకు తావిస్తుంది. వారి మద్దతుపైనే ఆధారపడిన ప్రభుత్వం కేంద్రంలో ఉన్న సమయంలో రాష్ట్రానికి ప్రతిష్ఠాత్మకమైన విశాఖ ఉక్కును ప్రభుత్వ రంగంలో కొనసాగించేలా సిఎం పట్టుబట్టలేరా? విశాఖ ఉక్కు కర్మాగారంలో ప్రభుత్వ వాటాలు అమ్మేసి ప్రైవేటుకు అప్పగిస్తామని కేంద్ర ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ శాఖ (దీపమ్) కార్యదర్శి ప్రకటన వెలువడినప్పటి నుండి గడచిన మూడున్నరేళ్లకు పైగా ఉక్కు కార్మికులు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. విశాఖ, ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజలతోబాటు యావత్ రాష్ట్రంలో ఆందోళనలు జరిగాయి. ఆ తరువాత కేంద్ర మంత్రులు ఎవరు మాటాడినా ప్రైవేటీకరణ తప్పదంటున్నారు కానీ ఆ పని చేయడానికి మాత్రం కేంద్రం సాహసించలేకపోయింది. ఇప్పుడు సాక్షాత్తూ ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామి కార్మిక సంఘాల ప్రతినిధులనుద్దేశించి మాట్లాడుతూ 'విశాఖ స్టీల్‌ప్లాంటును పరిశీలించాను. దేశ ఆర్థిక అభివృద్ధికి ఈ ప్లాంట్ సహాయపడుతోందని దీనిపై ప్రధానికి వివరిస్తా.' అని తెలపడం శుభ పరిణామం. ప్లాంట్ మూతబడుతుందని ఎవరూ భయపడవద్దని కూడా ఆయనన్నారు. 'ఉక్కు' మూతబడుతుందన్న భయం ఎవరికీ లేదు. దాన్ని ప్రైవేటుపరం చేస్తారన్నదే అసలు భయం. అయితే, కుమారస్వామి స్థూలంగా భరోసా ప్రకటించినా స్టీల్‌ప్లాంట్‌కు కీలకమైన సొంత గనుల సంగతి ఏమిటి? లేక ముడి ఖనిజం ఎన్‌ఎండిసి నుండి సరఫరా చేస్తారా? మధ్యే మార్గంగా సెయిల్‌లో విలీనం చేస్తారా? వంటి విషయాలేమీ చెప్పనేలేదు. కనుక ప్రైవేటీకరణపై సందిగ్ధత కొనసాగుతున్నట్టే! శేష త్యాగాలతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రైవేటుపరం కాకుండా కాపాడడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. ఉక్కు కర్మాగారం, ఉద్యోగుల క్వార్టర్సు వున్న గాజువాక అసెంబ్లీ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీ లభించింది. కాబట్టి అధికార కూటమికి ఆ బాధ్యత మరింత పెరిగింది. అక్కడ గెలిచిన ఎమ్మెల్యే టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు కూడా కావడం గమనార్హం. ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు మూడున్నరేళ్లుగా పోరాడుతున్నారు. 'ఉక్కు'ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. కేంద్రంలో టిడిపి మద్దతుపైనే ఆధారపడి ఎన్‌డిఎ సర్కారు మనుగడ సాగుతున్నందున దానిపై ఒత్తిడి తెచ్చి ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరింపజేయడం తెలుగుదేశం పార్టీ విద్యుక్త ధర్మం. రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి జాతీయ అధ్యక్షులైన చంద్రబాబు నాయుడు చొరవ తీసుకొని, ప్రధానిని ఒప్పించి లేదా ఒత్తిడి తెచ్చి, అవసరమైతే వివిధ రాజకీయ పార్టీల సహకారం తీసుకొని ఏవిధంగానైనా విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగేలా చూడాలి. దాని మనుగడకు అవసరమైన సొంత గనులు, ముడి ఖనిజ లభ్యత, వర్కింగ్ క్యాపిటల్ తదితర సమస్యలనూ పరిష్కరిం చాలి. ఇది రాష్ట్ర ప్రజలందరి ఆకాంక్ష.




ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# విద్వేషపూరితం - ఆర్‌ఎస్‌ఎస్ హిందూత్వం

***పాలక పార్టీ ప్రాధాన్యత మసకబారడం, ప్రతిపక్షం బలం పుంజుకోవడం లాంటి కారణాల రీత్యా నూతన పార్లమెంట్‌లో ప్రతిపక్షం తన స్వరాన్ని పెంచింది. ప్రారంభ సభను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించిన తరువాత జరిగిన చర్చలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల్ని తన ప్రసంగంలో లేవనెత్తడం ద్వారా స్పందించారు. తన ప్రసంగంలోని ఒక (బహుశా తొలగించబడిన) భాగం హిందూ మతం స్వభావానికి సంబంధించినది. ఆయన చెప్పే దాని ప్రకారం, హిందూ మతం సత్యం, అహింసపై ఆధారపడి ఉంటుంది. "భారతదేశం అహింసా మార్గాన్ని అనుసరించే దేశం, భయానికి సంబంధించిన దేశం కాదు. మన మహాపురుషులు అహింస గురించి, భయాన్ని అధిగమించే విషయం గురించి మాట్లాడారు." "హిందువులమని చెప్పుకునే వారు రోజంతా హింస, ద్వేషం, అసత్యాల గురించే మాట్లాడుతున్నార"ని రాహుల్ గాంధీ బిజెపి ఎంపీల వైపు చూపిస్తూ మాట్లాడారు.***

అనేక మంది సాధువులు రాహుల్ గాంధీ ప్రకటనలకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. అహ్మదాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంపై దాడి చేశారు. రాహుల్ గాంధీ, హిందువులందర్నీ హింసావాదులన్నారని, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ అనుబంధ సంస్థలు పట్టణాలకు వెళు తున్నాయి. మరోవైపు హిందూ మతం అంటే సత్యం, అహింస, ప్రేమలపై ఆధారపడుతుందంటూ రాహుల్ గాంధీ వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీ, అతని కుటుంబ సభ్యులపై (అంటే మన దేశానికి ప్రధానమంత్రులుగా సేవలందించిన జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీలపై)%ఔ% ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్తలు విమర్శలు చేస్తూ, వీరి భావజాలం సత్యానికి దూరంగా ఉంటుందంటున్నారు. ఆర్‌ఎస్‌ఎస్ ప్రకారం కాంగ్రెస్ పార్టీ మొదటితరం కేవలం మైనార్టీలు, వారి ఓటు బ్యాంకును కాపాడే విషయం గురించే ఆందోళన చెందుతూ వచ్చింది. హిందూ మతం యొక్క మానవీయ కోణాన్ని వివరించిన రాహుల్ గాంధీకి 'ఇండియా' వేదికకు చెందిన వారు చాలా మంది మద్దతుగా నిలిచారు. ప్రస్తుతం హిందూ మతం, హిందూత్వ పద ప్రయోగం మధ్య కొంత సందిగ్ధత ఉంది. నెహ్రూ మతతత్వానికి వ్యతిరేక ప్రచార పనిని ఆర్‌ఎస్‌ఎస్‌కు వ్యతిరేకంగానే ప్రారంభించాడని ఆర్‌ఎస్‌ఎస్ సిద్ధాంతకర్తలు విమర్శిస్తున్నారు. సోమనాథ్ దేవాలయాన్ని నాటి రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ ప్రారంభించడాన్ని నెహ్రూ వ్యతిరేకించినందుకు కూడా వారు ఆయనను వ్యతిరేకిస్తున్నారు. దయానంద సరస్వతి, స్వామి వివేకానంద, బంకించంద్ర చటర్జీ, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీల నుండి ఆర్‌ఎస్‌ఎస్ హిందూత్వ ఏర్పడిందని వారు వాదిస్తారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి, దయానంద సరస్వతి, స్వామి వివేకానంద భావజాలానికి




ఎలాంటి సంబంధమూ లేదు. కేవలం వారి భావజాలాన్ని కప్పిపుచ్చేందుకు మాత్రమే వారి పేర్లను ఉపయోగిస్తున్నారు.. **హిందూ మతం - హిందూత్వ :** హిందూ మతం అనేది ఒక ప్రవక్త ఆధారిత మతం కాదు కాబట్టి హిందూ మతం గురించి అనేక వివరణలు వున్నాయి. హిందూ మతానికి చెందిన పవిత్ర గ్రంథాలుగా భావించే వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత లేక మనుస్మృతులలో హిందూ అనే పదమే లేదు. ఈ పదాన్ని సింధూ పశ్చిమ ప్రాంతం నుండి వచ్చిన వారు సృష్టించారు. వారు "స" అనే శబ్దాన్ని "హ" గా పలకడం వలన "సింధూ", "హిందూ"గా మారింది. మొదట్లో ఈ పదం సింధూ నది నుండి సముద్రం వరకు వ్యాపించిన ప్రాంతాన్ని సూచించింది. ఇక్కడ వైదిక మతం, తంత్ర, అజివికాస్, నాథ్, శైవ, బౌద్ధ, జైన పూర్వ మత ధోరణులు కూడా ప్రధానంగా ఉన్నాయి. తరువాత కాలంలో "హిందూ" అనే పదం ఇక్కడ ఉన్న విభిన్న ధోరణుల (జైన, బౌద్ధ మతాలను మినహాయిస్తే) సమ్మేళనంగా మారింది. బ్రాహ్మణ వాదాన్ని మినహాయించి, మిగిలిన ధోరణులను శ్రమణులు అన్నారు. బ్రాహ్మణవాదంలో కుల, లింగ శ్రేణీగత వ్యవస్థ ఉండడమే బ్రాహ్మణ మతానికి, శ్రమణులకు మధ్య ఉండే ప్రధానమైన వ్యత్యాసం. "హిందూ మతం" అనే పద నిర్మాణం గురించి ప్రముఖ చరిత్రకారుడు డి.ఎన్.ఝూ, 2006లో జరిగిన ఇండియన్ హిస్టరీ కాంగ్రెస్‌లో తన అధ్యక్షోపన్యాసంలో చక్కగా వివరించారు. "హిందూ అనే పదం వలస రాజ్యానికి ముందు భారతదేశంలో వాడుకలో ఉంది. కానీ ఇది 18వ శతాబ్దం చివరలో, 19వ శతాబ్దం ప్రారంభంలో లేదు. దీనిని బ్రిటీష్ స్కాలర్లు తమ స్వప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నార"ని ఆయన పేర్కొన్నాడు. అప్పటి నుండి ఇది చాలా విస్తృత వినియోగంలో ఉంది. ఈ పదాన్ని ఉపఖండంలో సిక్కులు, జైనులు, బౌద్ధులు, ముస్లింలు, క్రైస్తవులు తప్ప అందరికీ ఉపయోగిస్తున్నారు. కఠినమైన సరిహద్దులేమీ లేకపోవడం వల్ల బ్రాహ్మణ స్రవంతి వేదాలను, మనుస్మృతిని పవిత్రమైన గ్రంథాలుగా ముందుకు తెచ్చింది. హిందూ మతానికి చెందిన ప్రధానమైన అవగాహనలు కూడా మారాయి. అంబేద్కర్ దృష్టిలో హిందూ మతంపై బ్రాహ్మణవాదం ఆధిపత్యం చెలాయించింది. అదే, ఆయన మనుస్మృతిని తగులబెట్టడానికి దారి తీసింది. మరోవైపు గాంధీజీ తనను తాను సనాతన హిందువుగా చెప్పుకున్నాడు. ఎవరి విశ్వాసాల ప్రకారం వారు మతాలను ఆచరించవచ్చని, ఇతర మతాలతో శాంతియుతంగా జీవించాలని 1921 అక్టోబర్ 6న 'యంగ్ ఇండియా'లో ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు రాహుల్ గాంధీ హిందూ మతం గురించి మాట్లాడుతూ%ఔ%హిందూ మతానికి సత్యం, అహింస, ప్రేమ ప్రధానమైన లక్షణాలని అదే పనిగా చెప్తున్నారు. 'హిందూత్వ' అనే పదాన్ని 1892లో చంద్రనాథ్ బసు సృష్టించి, దానిని ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని సాధించే ఆదర్శానికి అనుసంధానం చేశాడు. రాజకీయపరంగా 'హిందూత్వ' అనే పదాన్ని 1923లో సావర్కర్ తన "ఎసెన్షియల్స్ ఆఫ్ హిందూత్వ" రచనలో సృష్టించి, నిర్వచించాడు. ఈయన హిందూత్వ ఆర్యన్ జాతి, ఈ పవిత్ర భూమి (సింధూ నుండి సముద్రాల వరకు), బ్రాహ్మణ సంస్కృతిపై ఆధారపడి ఉంది. సావర్కర్ బౌద్ధమతం బోధించే అహింసను చాలా తీవ్రంగా విమర్శిస్తూ, భారతదేశ బలహీనతకు బౌద్ధమతం ప్రచారం చేసిన అహింసే ప్రధాన కారణమని అన్నాడు. ఇది పూర్తిగా మన చరిత్ర అవగాహనకు వక్రీకరణ. ఆధునిక భావంలో దేశం అనేది లేదు. ఒకవేళ మనం దేశంతో సమానమైన సామ్రాజ్యాలను ఆమోదించాలంటే, అశోకుడు బౌద్ధమతాన్ని స్వీకరించాడు. ప్రాచీన భారతదేశంలో ఆయన సామ్రాజ్యమే అతి పెద్దదనే విషయాన్ని మనం గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది. ఎవరైతే ఈ భూమిని తన పితృభూమిగా, పవిత్ర భూమిగా పరిగణించాడో అతడే హిందువు అని సావర్కర్ నిర్వచించాడు. ఆర్‌ఎస్‌ఎస్ సావర్కర్‌ను అనుసరించి%ఔ%ఇస్లాం, క్రైస్తవ మతాలను విదేశీ మతాలుగా పరిగణిస్తూ, ప్రాచీన పవిత్ర మత గ్రంథాలను (మనుస్మృతి వంటివి) సమర్థిస్తుంది. ఆర్‌ఎస్‌ఎస్ తన మతంలో భాగంగా హింసను సృష్టించింది. తన ప్రధాన కార్యాలయం వివిధ ఆయుధాలను ప్రదర్శించి, దసరా పండుగ రోజున వాటికి పూజలు నిర్వహిస్తుంది. ఆర్‌ఎస్‌ఎస్ శాఖలు ఖిల్జీ, బాబర్, ఔరంగజేబు లాంటి ముస్లిం రాజులను క్రూర పాలకులుగా చిత్రించడం ద్వారా, రాణా ప్రతాప్, శివాజీ, పృథ్వీరాజ్ చౌహాన్ లాంటి హిందూ రాజులను కీర్తించడం ద్వారా ద్వేషాన్ని వ్యాప్తి చేశాయి. అన్ని మతాలకు చెందిన ప్రజలంతా జాతీయోద్యమంలో పాల్గొన్న కారణంగా ఆ ఉద్యమాన్ని కూడా ఆర్‌ఎస్‌ఎస్ విమర్శించింది. ఇది దేవాలయాల విధ్వంసం, గొడ్డుమాంసం, బలవంతపు మత మార్పిడులు లాంటి భావోద్వేగ సమస్యల్ని చేపట్టింది కాబట్టి తనను తాను హిందువుల ప్రతినిధిగా చెప్పుకుంటుంది. 1948లో ఆర్‌ఎస్‌ఎస్ పై నిషేధం విధించిన తరువాత సర్దార్ వల్లభాయి పటేల్, అది వ్యాప్తి చేసిన విద్వేషాన్ని ఎత్తి చూపుతూ ఇలా అన్నాడు: "వారి ప్రసంగాలు మొత్తం మతోన్మాద విషంతో నిండి ఉన్నాయి. ఆ విషం యొక్క చివరి ఫలితంగా, దేశం అమూల్యమైన గాంధీజీ జీవితాన్ని త్యాగం చేయాల్సి వచ్చింది."

సావర్కర్-ఆర్‌ఎస్‌ఎస్ లు ద్వేషపూరిత మార్గాన్ని అనుసరించిన ఫలితంగా హింసా మార్గంలో ప్రయాణం చేస్తున్నాయి. అంబేద్కర్, హిందూ ఆచరణలో బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా నిలబడగా మహాత్మా గాంధీ, రాహుల్ గాంధీకి%ఔ%హిందూ మతానికి అందరినీ కలుపుకొనిపోయే, అహింసాయుతమైన అర్థాన్నిచ్చాడు.

## హెల్త్ వాయిస్

# మూడు వేల అడుగులతో రక్తపోటు నియంత్రణ



రోజుకు మూడువేల అడుగులు వేస్తే రక్తపోటు నియంత్రణలో ఉంటుందని, అధిక రక్తపోటును తగ్గించవచ్చని తాజా అధ్యయనం కనుగొంది. రక్తపోటు నిపుణుడు అయిన పెస్కాటెల్లో.. అయోవా స్టేట్ యూనివర్సిటీలో డక్ చన్ లీ ల్యాబ్‌లో ఎలిజబెత్ లెఫెర్ట్స్ అనే మరికొంతమంది పరిశోధకులతో కలిసి ఈ అధ్యయనం చేశారు. రక్తపోటుకు సంబంధించి వారు చేసిన ఈ పరిశోధన జర్నల్ ఆఫ్ కార్డియోవాస్కులర్ డెవలప్‌మెంట్ అండ్ డిసీజ్‌లో ప్రచురితమైంది. వయసుపైబడిన వారు అధిక రక్తపోటుతో బాధపడుతుంటారు. వీరు ఈ వయసులో రోజూ చేసే వాకింగ్ సమయాన్ని పెంచడం వల్ల వారికి ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయా లేదా అన్న కోణంలో ఈ పరిశోధన చేశారు. అయితే తాజా అధ్యయనానికి ముందు రోజుకు సగటున నాలుగు వేల అడుగులు వేసిన వృద్ధులపై అధ్యయనం చేశారు. అయితే నాలుగువేల అడుగులు అంటే మరీ ఎక్కువ సమయం పడుతుండటంతో ఎక్కువ శారీరక శ్రమ వల్ల వారు అలసటకు గురయ్యే అవకాశం ఉంది. అందుకని రక్తపోటు నియంత్రణకు రోజుకు సగటున 3 వేల అడుగులు నడవడం సహేతుక లక్ష్యమని పరిశోధకులు నిర్ణయించారు. కోవిడ్ మహమ్మారి ఉన్న సమయంలోనే ఈ అధ్యయనాన్ని నిర్వహించినట్లు పరిశోధకులు చెప్పారు. ఈ అధ్యయనంలో పాల్గొన్న వృద్ధులకు పెడోమీటర్లు, రక్తపోటు మానిటర్లు, స్టెప్ డైరీలతో కూడి ఓ కిట్‌ను పరిశోధకులు వారికిచ్చారు. రోజూ వారు ఎన్ని వేల అడుగులు వేస్తున్నారో పరిశీలించారు. ఇందులో పాల్గొన్న 21 మందిలో ఎనిమిది మంది అధిక రక్తపోటు నిరోధక మందులు వాడుతున్నారు. వీరంతా రోజూ చేసే వాకింగ్ సమయాన్ని మరికొంతసేపు పెంచడం వల్ల.. రక్తపోటు నియంత్రణలో ఉందని పరిశోధకులు గమనించారు. ఈ అధ్యయనంలో రక్తపోటు నియంత్రణకు శారీరక శ్రమ ముఖ్యమని పరిశోధకులు కనుగొన్నారు.


## వనిత వాయిస్



ఫ్యాషన్ ప్రపంచం చాలా పెద్దది. ముఖ్యంగా అమ్మాయిలు ఫ్యాషన్ లో మునిగి తేలుతుంటారు. దుస్తులు, మేకప్ నుండి అంతా తయారయ్యాక చివరగా పెర్ఫ్యూమ్ స్ప్రే చేయడం వరకు ఎక్కడా రాజీ పడరు. చాలామంది సెలబ్రిటీలను, హీరోయిన్స్ ను అనుసరిస్తారు. వారిలా చేయాలని చాలా ప్రయత్నాలు చేస్తుంటారు. వాటిలో పెర్ఫ్యూమ్ అప్లై చేయడం ఒకటి. టీవీ లో పెర్ఫ్యూమ్ యాడ్స్ గమనిస్తే గనుక హీరోయిన్స్ లేదా మోడల్స్ పెర్ఫ్యూమ్ ను చాలా స్టైల్ గా మెడ దగ్గర స్ప్రే చేస్తుంటారు. ఆ తరువాత చేతి మణికట్టు దగ్గర కూడా స్ప్రే చేస్తుంటారు. అయితే ఇలా స్ప్రే చేయడం ఎంత వరకు ఆరోగ్యకరం అనే విషయం మాత్రం ఆలోచించరు. మెడ దగ్గర, మణికట్టు దగ్గర పెర్ఫ్యూమ్ స్ప్రే చేస్తే జరిగేదేంటో.. దీని గురించి చర్మ సంరక్షణ నిపుణులు ఏం చెప్పారో తప్పనిసరిగా తెలుసుకోవాల్సి ఉంది. పెర్ఫ్యూమ్ ను మెడ, మణికట్టు దగ్గర స్ప్రే చేయడం వల్ల పిగ్మెంటేషన్ సమస్య బాధితులుగా మారే అవకాశం ఉంటుందట. పెర్ఫ్యూమ్ సువాసన చాలా ఘాటుగా ఉంటుంది. ఇందులో చాలా రసాయనాలు ఉంటాయి. ఇవి చర్మాన్ని దెబ్బతీస్తాయి. వీటిని ఫోటోసెన్సిటైజింగ్ ఏజెంట్లు అని అంటారు. పెర్ఫ్యూమ్ స్ప్రే చేసిన చర్మం భాగంలో పదునైన సూర్య కిరణాలు తాకినప్పుడు చర్మం చికాకు పెట్టడం, వాపుకు గురి కావడం, హైపర్పిగ్మెంటేషన్ కు దారితీయడం జరుగుతుంది. చాలా పెర్ఫ్యూమ్ ల తయారీలో ఆల్కహాల్ వాడతారు. ఈ ఆల్కహాల్, సింథటిక్ వాసనలు చర్మాన్ని చికాకు పెడతాయి. అలెర్జీని కలిగిస్తాయి. పిగ్మెంటేషన్ కు కారణమయ్యే మెలనోసైట్ లను ప్రేరేపించి చర్మాన్ని నల్లగా మార్చే మెలనిన్ ను ఉత్పత్తి చేసేలా చేస్తుంది. మచ్చలు ఏర్పడటానికి కూడా కారణం అవుతుంది. కొన్ని రకాల పెర్ఫ్యూమ్ లలో ఉండే రసాయనాల కారణంగా చర్మ సంబంధ వ్యాధులు వస్తాయి. ఇది కూడా పిగ్మెంటేషన్ ను కలిగిస్తుంది.

# దేవుడిని చూడాలంటే ఏ స్థితికి చేరుకోవాలి?

నాటి కృతయుగం నాటి హిరణ్యకశిపుని దగ్గర నుండి నేటి హేతువాదుల వరకు ఒకటే మాట. దేవుడు ఏడీ! ఎక్కడ ఉన్నాడు! ఉంటే కనపడడే. నీకు కనపడితే చూపించు? అని అడుగుతుంటారు. మరి కొందరు భక్తులు, స్వామీజిలను, బాబాలను, వాళ్లే దేవుళ్లుగా భావించి మొక్కుతుంటారు. కాని దేవుడు ఎవరికి కనిపిస్తాడు. దేవుడిని ఎవరు చూడగలరు అన్న విషయం చూస్తే, ఎవడైతే సకల చరాచర భూతములలో నన్ను చూస్తున్నాడో, నాయందే ఈ చరాచరజగత్తును దర్శిస్తున్నాడో, వాడికి నేను కనపడతాను, వాడు నాకు కనపడతాడు అంటాడు భగవంతుడు. కాబట్టి దేవుడిని చూడాలంటే ఈ స్థితికి చేరుకోవాలి. రాష్ట్రపతిని చూడాలంటే ఢిల్లివెళ్లాలి, రాష్ట్రపతి భవన్కు వెళ్లాలి, ముందస్తుగా ఎన్నో అనుమతులు తీసుకోవాలి. ఇంత తతంగం ఉంది. మన ఇంట్లో కూర్చుని "రాష్ట్రపతి ఏడీ! ఎక్కడున్నాడు! ఉంటే నాకు కనపడమను!" అంటే ఎలా ఉంటుందో ఇదీ అలాగే ఉంటుంది. ప్రతి దానికీ ఒక అర్హత ఉంటుంది. దేవుడిని దర్శించడానికి ఒక అర్హత ఉంటుంది. ఆ అర్హత సంపాదించడానికే మొదటి ప్రయత్నంగా, దేవుడిని గురించిన భావనను మన మనసులలో నింపడానికి దేవాలయాలు ఆవిర్భవించాయి. దేవాలయంలో దేవుడు ఉన్నాడు అని ప్రతిపాదించాయి. కాని మనం ఆ దేవాలయాల దగ్గర ఆ విగ్రహాల దగ్గర ఆ విగ్రహాలకు చేసిన అలంకారాల దగ్గర ఆగిపోతున్నాము. దేవుడు అనే వాడు ఒకడున్నాడు వాడి కోసరం ప్రయత్నం చేయాలి



అని బోధించడమే దేవాలయాల పరమార్థం. దేవుడు అనేది చూచే వస్తువు కాదు. దేవాలయములోని విగ్రహం కాదు. అదిఒక అనుభూతి. భగవంతుని అనుభవించాలి. తాదాత్మ్యం చెందాలి. అందుకే భాగవతంలో "నితాంత అపార భూతదయ" ను నాకు ప్రసాదించమని ఒక భక్తుడు భగవంతుని కోరాడు. అన్ని జీవులలో భగవంతుని చూడగలగాలి. పరమాత్మ లోనే అన్ని జీవరాసులను చూడగలగాలి. అంటే ఈ సృష్టి అంతా పరమాత్మ మయం అనే భావనకు రావాలి. ఈ ప్రపంచంలో వివిధ ఆకారములతో, పేర్లతో, రంగులతో, మానవులు, జంతువులు, పక్షులు తిరుగుతున్నాయి. కాని అన్నిటిలో అంతర్లీనంగా ఒక చైతన్యం ఉంది. యోగి అయిన వాడు పైపై ఆకారాలు, పేర్లు, రంగు కాకుండా లోపల ఉన్న ఆత్మస్వరూపాన్ని దర్శించాలి. సముద్రంలో వివిధములైన ఆకారాలలో అలలు వస్తుంటాయి. కాని ఆ అలలలో ఉన్నది అంతా నీరే అనే భావన రావాలి. తస్య అంటే అతనికి, అలా చూచేవాడికి, భావించేవాడికి, అహం ఆఅంటే నేను, న ప్రణశ్యామి అంటే కనపడకుండా పోను. అంటే తప్పకుండా కనపడతాను అని అర్థం. దేవుడిని దర్శించడానికి సాటి మానవులను మానవులుగా చూడటం, కేవలం మానవులలోనే కాకుండా, పక్షువులు, జంతువులు, పక్షులు అన్ని జీవరాసులలో.... అందరిలో పరమాత్మను దర్శించడం ముఖ్యం. కాని మానవత్వం మచ్చుకైనా కనిపించని ఈ లోకంలో దేవుడు ఎలా కనపడతాడు అని మనలను మనం ప్రశ్నించుకోవాలి. కాబట్టి దేవుడిని చూడాలంటే భేదభావం పోవాలి. సమానత్వం కావాలి. దానికి నిష్కామ కర్మ ఆచరించాలి. రాగద్వేషములు పోవాలి. ధ్యానయోగం కావాలి. ఇవే దేవుడిని చూడటానికి మార్గాలు. చాలా మంది ఈ మార్గాలను వదిలిపెట్టి, దేవుడు అక్కడ ఉన్నాడు, ఇక్కడ ఉన్నాడు, ఆ దేవుడు చాలా పవర్ఫుల్, ఈదేవుడిని నమ్ముకుంటే లాభం లేదు, ఆ స్వామీజి చాలా మహిమలు కలవాడు, ఆయనే దేవుడు అనే సంకుచిత భావాలతో అక్కడే ఉండి పోతున్నారు. ఈ రకం దేవుళ్లు మీరు వారి దగ్గరకు వెళితేనే కనపడతారు లేకపోతే కనపడరు. కాని దేవుడు అంతటా ఉన్నాడు. అందరిలో ఉన్నాడు. నీదగ్గరే ఉన్నాడు. నీతోనే ఉన్నాడు. నిన్ను చూస్తున్నాడు. కాబట్టి మనం దేవుడు ఎక్కడో ఒకచోటనే ఉన్నాడు అనే స్థాయి నుండి దేవుడు అంతటా నిండి ఉన్నాడు అనే స్థాయికి ఎదగాలి. సకల జీవరాసులలో ఆత్మస్వరూపుడైన పరమాత్మను చూడటమే కాదు, విశ్వచైతన్య స్వరూపుడైన పరమాత్మలో సకల జీవరాసులను చూడగలగాలి. ఇది ఎలా అంటే మనం భూమి మీద ఉన్నాము. ఈ భూమి లాంటి గ్రహాలు. తొమ్మిది ఉన్నాయి. ఇవన్నీ సూర్యుడు అనే నక్షత్రం చుట్టు తిరుగుతున్నాయి. సూర్యుడు లాంటి నక్షత్రాలు లక్షల కొద్దీ ఈ పాలపుంతలో అంటే గెలాక్సీ లో ఉన్నాయి. ఇటువంటి గెలాక్సీలు ఈ అనంత విశ్వంలో లక్షలు, కోట్లు ఉన్నాయి. ఇవన్నీ ఈ అనంత విశ్వంలో ఒక నియమం ప్రకారం సంచరిస్తున్నాయి. (దీనినే ఎక్స్పండింగ్ యూనివర్స్ అని మన ఖగోళ శాస్త్రవేత్తలు అంటారు) అంటే ఈ గ్రహాలు, నక్షత్రాలు, గెలాక్సీలు అన్నీ ఈ అనంత విశ్వంలో ఉన్నాయి. ఈ అనంత విశ్వమే విశ్వచైతన్యము, పరమాత్మ స్వరూపము. అందుకే సర్వవ్యాపి అయిన విష్ణువును, విశ్వకారం (అంటే విశ్వమే ఆకారముగా కలిగినవాడు), గగన సదృశం అంటే ఈ గగనము, ఆకాశము (స్పేస్)మాదిరి కనిపించేవాడు), మేఘవర్ణం (అంటే ఆకాశం మనకు నీలంగా కనపడుతుంది అందుకని నీలమేఘచ్ఛాయ కలవాడా) అని విష్ణువును స్తుతిస్తాము. కాబట్టి ఆ పరమాత్మ స్వరూపమైన విశ్వచైతన్యంలో మనం అంతా ఉన్నాము, మనందరిలో పరమాత్మ ఆత్మస్వరూపుడుగా ఉన్నాడు.

విశ్వ వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
ఆదివారం/
జూలై/14/2024
04
www.viswam
voice.com



## పిఠాపురం గురుకుల పాఠశాల
# పిఈటి టీచర్ క్రూరత్వం



### కూతురు ఆరోగ్యం కోసం తల్లిదండ్రుల ఆవేదన
### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సంఘటన

పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :

పిల్లలకి విద్యా బుద్ధులు నేర్పించవలసిన ఉపాధ్యా యురాలు క్రూరత్వంగా ప్రవర్తించి విద్యార్థిని ప్రాణాల మీదకు తీసుకొచ్చిన సంఘటన పిఠాపురం గురుకుల పాఠశాలలో చోటుచేసుకుంది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది తమ కూతురు ఆరోగ్యం కోసం ఆ తల్లిదండ్రుల ఆవేదన చూసిన వారిని సైతం కన్నీరు పెట్టించేలా చేస్తుంది. వివరాల్లోకి వెళితే...

స్థానిక అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని చిత్రాడ గ్రామానికి చెందిన నూరుకుర్తి అమృత పై పాఠ్యాంశాలు సరిగా చదవలేదని నెపంతో ప్రిన్సిపల్ త్రివేణి,పిఈటి తమ క్రూరత్వాన్ని చూపించారని తల్లితండ్రులు అంటు న్నారు. 24 గంటలసేపు ఒక గదిలో నిర్బంధించి హింసిచ్చారని కర్రతో కట్టడంతో బలమైన గాయాలు నడుము తలపై తగిలి స్పృహ తప్పి పడిపోయిన విద్యార్థిని కొందరు ఉపాధ్యాయులు వైద్యం నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లి చేతులు దులుపుకున్నారు.. అప్పటి నుండి తమ కూతురు తీవ్రమైన అనారో గ్యంతో బాధపడుతుందని తల్లితండ్రులు చెప్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి కాకుండా తమ స్తోమత మించి ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించినప్పటికీ ఇప్పటి వరకు తమ బాలిక కోల్కోలేదని తల్లిదండ్రులు కన్నీ రుమున్నిరవుతున్నారు. దీనికి కారణమైన ప్రిన్సిపల్, ఉపాధ్యాయురాలు మీద కంప్లైంట్ ఇవ్వడానికి తమను కనీసం గురుకులం లోనికి కూడా రానివ్వ డం లేదని వాపోతున్నారు. తమ బిడ్డల భవిష్యత్తు బాగుంటుందని గురుకుల పాఠశాలలో చేరుస్తామే కానీ. వారిని హింసిస్తారని కాదని అంటున్నారు. ఎవరికి చెప్పుకోవాలో తెలియక మాన సిక క్షోభ అనుభ విస్తున్నామని ఆ తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయురాలు మీద చర్యలు తీసుకోవాలని వారు కోరుకుంటున్నారు.ం

## ఆర్యాపురం బ్యాంకు ఎన్నికల బరిలో
# 34మంది అభ్యర్థులు

### ఎన్నికల అధికారి కృష్ణకాంత్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రతిష్టాత్మక ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికలకు నామినేషన్ల ఉపసంహరణ తర్వాత 34 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఎన్నికల అధికారి వి.కృష్ణకాంత్ ప్రకటించారు.శనివారం నామినేషన్ల ఉపసంహరణ అనంతరం నియోజకవర్గం-1లో 31మంది అభ్యర్థులు బరిలో ఉండగా,నియోజకవర్గం-2లో ఒక అభ్యర్థి, నియోజకవర్గం-3 లో 3 అభ్యర్థులు పోటీలో ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గం-2లో ఒకేఒక అభ్యర్థి పోటీలో ఉన్నందున ఎన్నికల గుర్తు కేటాయించ లేదన్నారు.పోటీలో ఉన్న నియోజకవర్గం-1, నియోజకవర్గం-3 అభ్యర్థులకు గుర్తులు కేటాయించినట్లు ఆయన వివరించారు. ఈనెల 20వతేదీన ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటలవరకు ఎస్.కె.వి.టి.ఇంగ్లిషు మీడియం హైస్కూల్, ఎస్.కె.వి.టి.డిగ్రీ కళాశాలలో పోలింగ్ జరుగుతుందని జరుగుతుందని కృష్ణకాంత్ తెలిపారు. నియోజకవర్గం-3 కు సంబంధించి పోలింగ్ దివాన్ చెరువు, విశాఖపట్నం(సీతమ్మ ధార), అమలాపురం,భీమవరం, గుంటూరులోని ఆర్యాపురం అర్బన్ బ్యాంకు బ్రాంచీలలో పోలింగు జరుగుతుందని ఆయన తెలియచేశారు.

## ఐ.టి.ఐ లో రెండవ విడత ప్రవేశాల కొరకు
# ధరఖాస్తులు ఆహ్వానం

**ధరఖాస్తు కి చివరి తేదీ.24-07-2024**
**సాయంత్రం 5:00 గం..లలోపు**

**వెరిఫికేషన్ కి చివరి తేదీ. 25-07-2024**
**సాయంత్రం 5:00 గం..లలోపు**

**జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ప్రకటన వెల్లడి**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** పదవ తరగతి ఉత్తీర్ణులైన మరియు ఇంటర్మీడియట్ ఫెయిల్ అభ్యర్థులకు ఐ.టి.ఐలలో ప్రవేశం కొరకు తూర్పు గోదావరి జిల్లాలో గల ప్రభుత్వ మరియు ప్రవేట్ ఐ.టి.ఐలలో 2024-25 సంవత్సరమునకు గాను రెండవ విడత అడ్మిషన్స్ కొరకు ధరఖాస్తులు కోరడమైనది. అభ్యర్థులు తమ యొక్క అన్ని ధృవ పత్రములతో %ఈఅ.ఖజూ.స్త్రశీజ.అఅ% అను వెబ్సైట్ ద్వారా తేది.24-07-2024 సాయంత్రం 5:00 గం"ల లోపు ధరఖాస్తు చేసుకుని రసీదు పొందవలెను. ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తేదీ.25.07.2024 సాయంత్రం 5:00 గం"ల లోపు ఒరిజినల్ సర్టిఫికెట్స్ మరియు ఒక జత జిరాక్స్ కాపీలతో వచ్చి వెరిఫికేషన్ చేయించుకుని రశీదు పొందవలెను.అభ్యర్థుల సౌకర్యార్థం ప్రభుత్వ ఐటిఐలోనే రిజిస్ట్రేషన్ కౌంటర్స్ ని ఏర్పాటు చేయడం జరిగినది పూర్తి వివరములకు 9294050231 మరియు 7801095303 నంబర్స్ లలో సంప్రదించ వచ్చునని ప్రిన్సిపాల్ ఎల్.ఆర్.ఆర్. క్రిష్ణన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## పంచాయతీలు, అర్బన్ ప్రాంతాల్లో 100 శాతం
# పన్నులు లక్ష్యం సాధించాలి

### పన్నుల వసూళ్లు ను వారం రోజుల్లో పూర్తి చెయ్యాలి : కలెక్టర్ పి. ప్రశాంతి




రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్ : స్థానిక సంస్థల బలోపేతానికి ఆర్థిక స్వావలంబన ప్రధాన వనరు అని, పంచాయతీ కార్యదర్శులు పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు.శు క్రవారం సాయంత్రం కలెక్టరేట్ దృశ్య మాధ్యమం ద్వారా పన్నుల వసూళ్లు, ఉచిత , తదితర అంశాలపై ఇన్చార్జి జాయింట్ కలెక్టర్ కే. దినేష్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో పన్ను లు, పన్నేతర వసూళ్లు కు సంబంధించి రాజమండ్రి నగర పాలక సంస్థ, 300 గ్రామ పంచాయతి లల్లో కలిపి రూ.200 కోట్ల 27 లక్షల కు గాను రూ.120 కోట్ల 19 లక్షలు సాధించడం జరిగిందన్నారు. మిగిలిన మొత్తాన్ని వారం రోజుల్లోగా వసూలు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీ పరిధిలో పన్నేతర వసూళ్ళు 63 శాతం, పన్నుల వసూళ్ళు 70 శాతం మాత్రమే ఉన్నట్లు తెలిపారు. ఉచిత ఇసుక పాలసీ అమలు విషయములో మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాలని తెలియ చేసారు. పి ఎం విశ్వకర్మ కింద 45 వేల లబ్ధిదారులను నమోదు చెయ్యడం జరిగిందనీ , వారికిఐదు రోజుల పాటు కార్యాశాల నిర్వహించి నియమ నిబంధనలు, పథకం య్నొక్క ముఖ్య ఉద్దేశ్యం, ప్రయోజనం పై అవగాహన కల్పించాలన్నారు. నియోజక వర్గ స్థాయిలో ఆమేరకు శిక్షణ తరగతుల నిర్వహణ కోసం తగిన కార్యచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలియ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ జాయింట్ కలెక్టర్ కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ, ఇసుక పాలసీ కి వినియోగదారులకి ఇసుక సరఫరా సమయంలో భవన నిర్మాణ ప్లాన్ అనుసరించి కేటాయింపులు చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఉచిత ఇసుక పంపిణీ ప్రక్రియ ను క్రమబద్ధీకరణ కోసం నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. ఇండ్ల నిర్మాణ, మరమ్మత్తులు విషయములో టౌన్ ప్లానింగ్, పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని, అందుకు అనుగుణంగా ఇసుక ఇవ్వవలసి ఉంటుందని తెలియ చేసారు. అనధికార ఇసుక రవాణా, నిలవ ఉంచుతున్న సంఘటనలు గుర్తిస్తే, వాహనాలు సీజ్ చేసి, వాటిపై కేసులు నమోదు చేసి, మార్గదర్శకాలు మేరకు అపరాధ రుసుం వసూలు చేయాలన్నారు. ఎటువంటి అనధికార లావాదేవీలు అనుమతి ఇవ్వరాదని, అటువంటి సందర్భాల్లో పంచాయతీలను బాధ్యులని చేస్తామని ఆయన తెలియ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి డి. రాంబాబు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డివిజనల్, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## కోరుకొండ నరసన్న
# హుండీ అపహరణ

### ముద్దాయిలు అరెస్ట్-సొమ్ములు స్వాధీనం



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండ స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి కొండ కింద ప్రధాన ద్వారం వద్ద ఉన్న హుండీ శుక్రవారం రాత్రి అపహరానికి గురైందని ఆలయ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని కోరుకొండ ఎస్సై ఆనంద్ కుమార్ తెలిపారు. శనివారం ఉదయం విషయం తెలుసుకున్న ఆలయ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయగా, వెంటనే అప్రమత్తమైన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ను పరిశీలించి దర్యాప్తు ప్రారంభించారు. నరసన్న హుండీని కొల్లగొట్టిన దొంగలు సీతానగరం మండలం రఘుదేవపురంలో మరో ఆలయంలో దొంగతనానికి పాల్పడుతుండగా ఒక దొంగను గ్రామస్తులు పట్టుకున్నారు. పోలీసుల దొంగను అదుపులోకి తీసుకొని విచారించగా మరో దొంగను అదుపులోకి తీసుకున్నారు. దీంతో ఇద్దరినీ అరెస్ట్ చేసి హుండీలోని సొమ్మును పోలీసు స్వాధీనం చేసుకున్నారు. విషయం తెలుసుకున్న రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సంఘటన స్థలాన్ని పరిశీలించి, భవిష్యత్తులో ఇటువంటి దొంగతనాలు జరగకుండా ప్రతిష్ట చర్యలు చేపడతామని, గిరి ప్రదక్షణ దారిని త్వరలోనే అభివృద్ధి చేసి భక్తులకు ఏ ఆటంకం లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అన్నవరం దేవస్థానం అధికారులు పోలీసులు పాల్గొన్నారు.

## సత్తా చాటుతున్న భద్రాచలం సిటీ
# స్టైల్ జిమ్ క్రీడాకారులు

### జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక.. అభినందించిన క్రీడాసంఘాలు , పట్టణ ప్రముఖులు



**భద్రాచలం, విశ్వంవాయిస్ న్యూస్ :** హైదరాబాద్ నగరంలోని చందానగర్ లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన ఇద్దరు క్రీడాకారులు పాల్గొని బంగారు పతకాలు సాధించి తమ సత్తా చాటారు. ఈ క్రమంలో ఈనెల 22 నుండి 26 వరకు మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగే జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు వారిరువు క్రీడాకారులు మహంతి వెంకటకృష్ణాజి ( సుధా జ్యువెలర్స్ అధినేత ) , గాలి రామ్మోహన్ రావు ( నేషనల్ గోల్డ్ మెడలిస్ట్ ) ఎంపికైనట్లు భద్రాద్రికొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులు గతంలో అనేకసార్లు జిల్లా , రాష్ట్ర , జాతీయ స్థాయి పోటీలలో కూడా పలుమార్లు సత్తా చాటడం జరిగిందన్నారు. సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులకు ప్రతిరోజు ఉదయం , సాయంత్రం రెండు గంటలు చొప్పున ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఎంపికైన క్రీడాకారులను పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి అసోసియేషన్ సభ్యులు, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ , డాక్టర్ నరసింహారెడ్డి , ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ శోభన్ నాయక్ , ప్రముఖ సంఘ సేవకుడు గాదె మాధవరెడ్డి , సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించారు.

# పోలవరంపై మన అందరి బాధ్యత ఉంది

### అప్పటి ఇప్పటి ప్రభుత్వాలకు పోలవరంపై చిత్తశుద్ధి లేదు : మాజీ ఎంపీ హర్ష కుమార్

**రాజమహేంద్రవరం విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక రాజీవ్ గాంధీ డిగ్రీ కళాశాల ప్రాంగణం ప్రెస్ రూమ్ లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో ముఖ్యమంత్రులు మారినప్పుడల్ల కాంట్రాక్టర్లు మారిపోతున్నారు.దీనివలన డయాఫ్రమ్ వాల్ కొట్టుకు పోయింది.శ్వేతపత్రం విడుదల చేసిన సిఎం చంద్రబాబు ఎంత ఖర్చు పెట్టారు,ఇంకా ఎంత ఖర్చు అవుతుంది అన్న విషయాలు ప్రస్తావించలేదు.పోలవరం వద్ద కోయిడా ప్రాంతం వరకు సమానంగా ఉండే ప్రవాహం, పోలవరం వచ్చే క్రమంలో మధ్యలో 9 టీ ఎంసీల నీళు వృథా అవుతూ మనం నష్టపోతున్నాయి.నీటి ప్రవాహాన్ని ఎలా అరికట్టాలి అన్నది ప్రభుత్వ బాధ్యత. అప్పటి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వేసిన శీనయ్య కమిటీ రెండు డయాఫ్రమ్ వాల్ కట్టాలని



చెప్పారు. పోలవరం రిఫ్ట్ 3 జోన్ భూకంప ప్రాంతంలో ఉంది.డయాఫ్రమ్ వాల్ ఒక చోట 52 మరోచోట 92 మీటర్లు నిర్మించారు. డయాఫ్రమ్ వాల్ కచ్చితంగా హార్డ్ రాక్ వరకు పునాది వెళ్ళాలి అని జి ఎస్ ఐ సూచించారు.వాటికి బాధ్యత అప్పటి ఇంజనీర్లు, మారిన కాంట్రాక్టర్లు మీద కూడా ఉంది.ఛాలెంజ్ చేస్తున్న హార్డ్ రాక్ వరకు పునాది నిర్మించలేదు కాబట్టి డయాఫ్రమ్ వాల్ కొట్టుకుపోయింది దీనికి సిఎం చంద్రబాబు బాధ్యుడు అవుతాడు, డబ్బులు, క్రెడిట్ దక్కించుకుందం అనే తప్ప పోలవరం పై చిత్త శు ద్దిలేదు.పోలవరాన్ని ఏటిఎమ్ లాగా వాడుకున్నారు,ఈ భారం అంతా ప్రజలపై పడుతుంది.జగన్ ఋషికొండ లో కట్టిన ప్యాలస్ కి 500 కోట్లు ఖర్చు చేశాడు అని అందరూ విమర్శించారు కానీ, ఆనాడు చంద్రబాబు బస్సులు పెట్టు 500 కోట్లు ఖర్చు పెట్టీ పోలవరం దర్శనార్థం ప్రజలను దర్శించడానికి వృథాగా ఖర్చు చేశాడు పెట్టాడు,పోలవరం లోపభూయిష్టం కాదని చెబిత రాజకీయాలు నుండి తప్పుకుంటాను..ప్రజలు ఈ విషయం గమనించాలని కోరుతున్నాను. అని డ్యాం కట్టాలన్నది ఒక అంతర్జాతీయ కుట్ర మిగిలి పోతుంది అని ఈ సంధర్భంగా అన్నారు.

### ధరల నియంత్రణ

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

**రైతు బజార్ లో చౌక ధరలకు నిత్యావసరాలు లభ్యం**

**ప్రజలు వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే వేగుళ్ళ**



**మండపేటటౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** గత ప్రభుత్వ హయంలో నిత్యావసర వస్తువులు ధరలకు కళ్లెం వేయలేకపోయారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పేర్కొన్నారు. కూటమి అధికారంలో వచ్చాకా ధరలు నియంత్రణ ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. మండపేట గాంధీనగర్ రైతు బజార్ లో చౌక ధరలకు నిత్యావసరాలు లభ్యం అయ్యేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు.ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.అధిక ధరల నియంత్రణలో భాగంగా మండపేట గాంధీనగర్ రైతుబజారులో తక్కువ ధరలకే నాణ్యమైన బియ్యం, కందిపప్పును అందుబాటులో ఉంచామని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు అధికారులతో కలిసి పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కౌంటర్ ను ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ల మాట్లాడుతూ మార్కెట్ ధరలకన్నా తక్కువ ధరలకు బియ్యం, కందిపప్పు ప్రజలకు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పతి వాడ నూక దుర్గా రాణి, వైస్ చైర్మన్ పిల్లి గణేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ చుండ్రు వరప్రకాష్, టిడిపి పట్టణ అధ్యక్షులు ఉంగరాల రాంబాబు, తహసిల్దార్ సురేష్ కుమార్ కమిషనర్ బి రాము, టిడిపి నాయకులు చింతలపూడి సత్తిబాబు తదితర్లు పాల్గొన్నారు.

### ఆషాఢ శుక్రవారం

# పెద్దమ్మ తల్లి ఆలయంలో పోటెత్తిన భక్తులు



మండపేట టౌన్ న్యూస్ : పవిత్ర అషాడ మాసం లో రెండవ శుక్రవారం మండపేట ఏడిద రోడ్ లోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయంకు భక్తులు పోటెత్తారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించారు.అర్చనలు అభిషేకాలు పూజలు జరిగాయి. పెద్ద ఎత్తున భక్తులు తరలి రావడం తో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది.పెద్దమ్మ తల్లి ఆలయంలో పలువురు భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు.ఈ నేపథ్యంలో అనపర్తి మండలం పెడపర్తి గ్రామానికి చెందిన సబ్బెళ్ళ సత్తిరెడ్డి ఎస్ ఎస్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో పెడపర్తి నుండి ఏడిద పెద్దమ్మ తల్లి ఆలయం కు పాదయాత్ర నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలలో అనపర్తి భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమి విజయాన్ని సాధించాలని సత్తిరెడ్డి మొక్కుకున్నారు. శుక్రవారం కావడంతో పెడపర్తి నుండి పెద్దమ్మ తల్లి ఆలయానికి కాలినడకతో చేరుకున్నారు. ఎస్ఎస్ ఫ్రెండ్ సర్కిల్ ఆధ్వర్యంలో మొక్కు తీర్చుకున్నారు. తొలుత పెడపర్తి శివాలయం వద్దనుండి పాదయాత్ర ను అనపర్తి ఎమ్మెల్యే కుమారుడు నల్లమిల్లి మనోజ్ రెడ్డి జండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు. మండపేట చేరుకున్న పాదయాత్రను పెద్దమ్మ తల్లి ఆలయ చైర్మన్ వాలిన వీరబాబు స్వాగతం పలికారు . అనంతరం పెద్దమ్మతల్లి ఆలయ చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ కోరికలు తీర్చే తల్లిగా ప్రసిద్ధిగాంచిన పెద్దమ్మ తల్లి ఆలయానికి భక్తులు కోరికలు కచ్చితంగా నెరవేరుతుందని తెలిపారు. కొంతమంది ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో ఫేక్ ఎకౌంట్లో పెద్దమ్మ తల్లి ఆలయం గురించి తప్పుడు పోస్టు పెడుతున్నారని అవేదన వ్యక్తం చేశారు .అటువంటి వారికి పెద్దమ్మతల్లి సరైన తగిన గుణపాఠం చెప్తుందని వీరబాబు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెడపర్తి సబళ్ళసత్తిరెడ్డి, కర్రి మురళి కృష్ణ రెడ్డి, సత్తి శివారెడ్డి ,సత్తి తాతరెడ్డి, పెద్దమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు కేతినా శ్రీనివాసు,మండపూడి చంద్రశేఖర్, చల్ల శివరాం, అడ్డాల సత్తిబాబు, శివ, ఆలయ వాలంటీర్లు, ,పెద్దమ్మ తల్లి ఆలయం వాలంటీర్ పాల్గొన్నారు.

### పి.టి.ఎస్.ఎఫ్ ప్రధాన కార్యాలయాన్ని సిటి ఎమ్మెల్యే

# ఆదిరెడ్డి వాసు చేతులమీదుగా ప్రారంభం

*కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు హాజరు*

*విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పి.టి.ఎస్.ఎఫ్. బాటలు వేయాలి*

*పలువురు వక్తలు ఆకాంక్ష*



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** నిరక్షరాస్యత నిర్మూలన, సంపూర్ణ అక్షరాస్యత సాధించడం, విద్యార్థినీ విద్యార్థుల బంగారు భవిష్యత్తు కోసం ఏర్పడిన పేరెంట్స్ టీచర్స్ అండ్ స్టూడెంట్స్ యునైటెడ్ ఫెడరేషన్ (పి.టి.ఎస్.ఎఫ్)తన లక్ష్యాన్ని సాధించాలని వక్తలు ఆకాంక్షించారు. ఈ సంస్థ సేవలనుటీచర్లు, తలిదండ్రులు, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కొల్లపు వేణు సారధ్యంలో పి.టి.ఎస్.ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యాలయం కంబాలచెరువు హైటెక్ బస్టాండ్ ఎదురుగా ఉన్న శ్యామలా బిల్డింగ్ లో ఏర్పాటు చేశారు.ఈ కార్యాలయాన్ని శనివారం ఉదయం రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్,గుడా మాజీ చైర్మన్ గన్ని కృష్ణ, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆకుల వీర్రాజు, రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు, న్యాయవాది పి.శ్రీనివాస్,నఖ చిత్రకారుడు రవి పరస, ఎం. వెంకటేశ్వర రావు,నాయకులు నక్కా శ్రీనగేష్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశి నవీన్ కుమార్,బోడా వెంకట్, బి.జార్జి ఆంటోని,కె.కె.సంజీవరావు, కాకినాడ జిల్లా టీడీపీ ఎస్సీ సెల్ కార్యదర్శి దారా ఏసురత్నం, టిడిపి రాజమండ్రి సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చినరాజు,మాజీ కార్పొరేటర్, బీజేపీ నాయకురాలు రేలంగి శ్రీదేవి, టీడీపీ నాయకురాలు ఖండవిల్లి లక్ష్మి తదితర ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ మాట్లాడుతూ తల్లిదండ్రుల కంటే ఉపాధ్యాయులనే పిల్లలు ఎక్కువగా అనుసరిస్తారని వారు చెప్పిందే కరెక్టు అని నమ్ముతారని పేర్కొన్నారు.పిల్లలను తీర్చిదిద్దే వరం టీచర్లకే ఉందన్నారు.గన్నికృష్ణ మాట్లాడుతూ నిర్వాహకుల ఆశయం నెరవేరాలని ఆకాంక్షించారు. పి.టి.ఎస్.ఏఫ్ నిర్వాహకులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని వక్తలు చెప్పారు.కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ములుగు కిరణ్ కుమార్, కార్యనిర్వాహక కార్యదర్శి నక్కా వెంకటరత్నంరాజు, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్,తురకల నిర్మల,మోతా నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### కార్మిక శాఖ మంత్రి

# సుభాష్‌ను కలిసిన కొన



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, రామచంద్రపురం ఎమ్మెల్యే వాసంశెట్టి సుభాష్‌ను జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు కొన సత్య నారాయణ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రామచంద్రపురం లోని మంత్రి నివాసంలో ఆయనను కలిసి పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా కొన సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చంద్ర బాబు సారధ్యంలో 30రోజుల్లో 30 కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించిందని పేర్కొన్నారు. మెగా డిఎస్సీ, పించన్లు,లేండ్ టైటిలింగ్ యాక్ట్,ఉచిత ఇసుక, నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ రైతుబజార్లో తక్కువరేట్లకే, అమరావతి, పోలవరం పనులు ప్రారంభం వంటి పనులు చేసిందని కితాబు ఇచ్చారు. పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే ఆలోచన చేస్తున్నారని కొనియాడారు. నిరుద్యోగ సమస్య లేకుండా రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. రాబోయే ఈ 5 సంవత్సరాల్లో కేంద్రం అండదండలతో రాష్ట్రం అన్ని విధాలుగా మరింత అభివృద్ధి చెందుతుందని కొన ఆశాభావం వ్యక్తం చేశారు.కార్మిక శాఖ మంత్రి సుభాష్ నిత్యం ప్రజల్లో ఉంటూ అందరి మన్ననలు పొందుతున్నారని పేర్కొన్నారు.

### కస్తూర్బా వృద్ధాశ్రమంలో యర్రా వేణుగోపాల రాయుడు

# జన్మదిన వేడుకలు

**యర్రా యువసేన సభ్యులచే నిత్యావసర వస్తువుల పంపిణీ చేశారు**



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి యర్రా వేణుగోపాలరాయుడు పుట్టినరోజు సందర్భంగా యర్రా యువసేన ఆద్వర్యంలో వేడుకలు స్థానిక వీరభద్ర పురం కస్తూరిబా వృద్ధుల ఆశ్రమంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. యర్రాయువసేన సభ్యులు అల్లాటి రాజు, పైడి రాజు,మంచాల సునీల్, కరక ప్రసాద్, గొల్లవెల్లి త్రిమూర్తులు, పోతుల నాగ శ్రీనివాస్, మురళి, రాజు, భాస్కర్, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.20 మంది వృద్ధులకు బెడ్ షీట్లు, కొబ్బరి నూనె, పేస్టులు వంటి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అల్లాటి రాజు మాట్లాడుతూ వృద్ధుల కోరిక మేరకు వారికి అవసరమైన నిత్యావసర వస్తువులను అందించినట్లు తెలిపారు.

### ఎమ్మెల్యే కోసం మొక్కుతీర్చుకున్న

# మాచవరం గ్రామస్తులు



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మండపేట నియోజకవర్గ ఎమ్మెల్యేగా వేగుళ్ల జోగేశ్వరరావు నాల్గవసారి గెలిపొందడంతో మండలం మాచవరం గ్రామస్థులు ఆదివారం పశ్చిమగోదావరి జిల్లా గౌరి పట్నం మేరిమాత ఆలయానికి పాదయాత్రగా వెళ్లి మొక్కు తీర్చుకున్నారు. మాచవరం గ్రామానికి చెందిన టీడీపీ ఎస్సీసెల్ నాయకుడు కొడి చిన్న అప్పారావు ఆధ్వర్యం లో గ్రామం నుంచి కాలినడకన గౌరిపట్నం వెళ్లి మేరిమాతను దర్శించుకుని మొక్కుతీ ర్చుకున్నారు. ఈసందర్భంగా చిన్న అప్పారావు మాట్లాడుతూ మండపేట ఎమ్మెల్యేగా వేగుళ్ల జోగేశ్వరరావు గెలిపొందితే గౌరిపట్నం మేరిమాత ఆలయానికి కాలినడకన వస్తామని మొక్కుకున్నామని వేగుళ్ల గెలుపొందడంతో మొక్కు తీర్చుకున్నామని చె ప్పారు. పాదయాత్ర చేపట్టిన వారిలో కొమ్ము సురేష్ దుల్ల రమణ, తాతపూడి శ్రీను, కోడి అప్పన్న, కొండ్రు లక్ష్మి, కొమ్ము బేబి, దుల్ల చిన్నారి తదితరులు ఉన్నారు.

### పూడికతీత పనులు పరిశీలించిన

# ఎమ్మెల్యే వేగుళ్ల



**మండపేట టౌన్, విశ్వంవాయిస్ :** వర్షాకాలం నేపథ్యంలో మండపేట పట్టణ పరిధిలోని గొల్లపుంత కాలనీ రోడ్డులో రామచంద్రుడు కాలువలో జరుగుచున్న పూడికతీత పనులను శనివారం శాసన సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు పరిశీలించారు. త్వరితగతిని పనులు పూర్తిచెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సిద్దిరెడ్డి రామన్న, మాజీ సొసైటీ అధ్యక్షులు గనిశెట్టి వెంకటేశ్వర్లు, పాల్గున్నారు..

# భాజపా మండల జనరల్ సెక్రటరీగా చీర్ల



**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్:** కోరుకొండ భారతీయ జనతా పార్టీ మండల జనరల్ సెక్రటరీగా చీర్ల రాధాకృష్ణ నియమితులైనట్లు రాజానగరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి తెలిపారు. శనివారం కోరుకొండలో భాజపా మండల అధ్యక్షులు నీలపాల వెంకన్న ఆధ్వర్యంలో నీరుకొండ వీరన్న చౌదరి, ఏపీఆర్ చౌదరి చేతుల మీదుగా రాధాకృష్ణకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు భాజపా నాయకులు రాధాకృష్ణకు అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా జనరల్ సెక్రటరీగా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు రజిని, తగరంపూడి గణపతి తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక



**రాజమండ్రి, విశ్వంవాయిస్ రూరల్ :** మండలం ధవళేశ్వరం గ్రామంలో కాంతరాజు ప్రాథమిక పాఠశాలలో 2001-2002 విద్యా సంవత్సరంలో ఏడో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 2001-2002 విద్యా సంవత్సరంలో ఏడవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు అపూర్వ కలయికను నిర్వహించి పాఠశాలలో వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఒకరిని ఒకరు కలుసుకొని వారి వారి కుటుంబాల పరిస్థితులను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పాఠశాలలో విద్యను అభ్యసించిన రోజుల్లో గత స్మృతులను నెమరు చేసుకున్నారు. పాఠశాల స్థాయి విద్యను అభ్యసించిన రోజులు ఎంతో విలువైన రోజులని ఈ సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు తమ మనోభావాలను వ్యక్తపరిచారు. తమ సహ విద్యార్థులు ఎవరైనా అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంటే వారికి అందరూ కలిసికట్టుగా ఆర్థిక సహాయం అందిస్తామని భరోసాగా నిలబడతామని తెలియజేశారు.

### 103 వారం సాయిప్రియ

# సేవా సమితి అన్నదానం



**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పిఠాపురం శాసనసభ నియోజకవర్గం కేంద్రం పిఠాపురంలోని పశువుల సంతలో రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, వివిధ ఆస్పత్రుల్లోకి వచ్చి వెళ్లే రోగులకు, అలాగే బాటసారులకు నిర్వహించిన డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం ఈ శనివారం కూడా విజయవంతంగా జరిగింది. పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని సాయిప్రియ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, సాయిప్రియ హోల్ సేల్ కిరాణా, జనరల్ స్టోర్స్ యజమాని, పిఠాపురం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు జ్యోతుల శ్రీనివాసు తన సొంత సొమ్ములను వెచ్చించి ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం పేరుతో 103 వారాలుగా ప్రతీ శనివారం పశువుల సంత సందర్భంగా మధ్యాహ్నం పూట అన్నదానాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఈ శనివారం మధ్యాహ్నం కూడా 11- 3 గంటల మధ్య వర్షంలో సైతం మొత్తం 700 మందికి అన్నదానం చేసారు. పైన భారీగా వర్షం కురుస్తున్నప్పటికీ టార్పాలిన్ టెంటుల క్రింద ఈ అన్నదానం నిర్విఘ్నంగా సాగింది. సమయానికి అన్నార్తుల క్షుద్బాధను తీర్చి సంతృప్తి పరచింది. దీంతో అన్నదానాన్ని స్వీకరించిన వారు తమ సంతోషాన్ని వ్యక్తం చేసారు. ఈ డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రంలో ఆహార వడ్డనలో స్వచ్ఛందంగా సేవలను అందించిన పిఠాపురం నగర జనసేన నాయకులు అల్లం కిషోర్, దుర్గాడకు చెందిన తోగర స్వామి, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీనులను జ్యోతుల శ్రీనివాసు ప్రత్యేకంగా అభినందించారు. ప్రజల ఆదరణ ఉన్నంత వరకూ ఈ ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణ డొక్కా సీతమ్మ అన్న సదుపాయ కేంద్రం ప్రతీ శనివారం మధ్యాహ్నం పూట నిరవధికంగా కొనసాగుతూ ఉంటుందని, ఈ అన్న సదుపాయ కేంద్రం ఆశయానికి అనుగుణంగా అర్హులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాడు నియోజక వర్గం శంఖవరం మండలం కత్తిపూడిలోని సాయిప్రియ సేవా సమితి శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చింది.

### వరద ప్రభావిత ప్రాంత ప్రజలకు

# అవగాహన కల్పించిన ఐటీడీఏ పీఓ





**చింతూరు డివిజన్, విశ్వంవాయిస్ న్యూస్ :** చింతూరు డివిజన్లోని కూనవరం, ఎటపాక, విఆర్ పురం, చింతూరు వరద ప్రవాహ ప్రాంతాల్లోని ప్రజలు వరదలు ఎక్కువ వచ్చిన వెంటనే ప్రభుత్వం ఏర్పాటు చేసే పునరావాస కేంద్రాలకు వచ్చుటకు సిద్ధంగా ఉండాలని చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య పేర్కొన్నారు. శనివారం సాయంకాలం కన్నాయిగూడెం ఆర్ అండ్ ఆర్ కాలనీలు, వేటపాక మండలంలోని వరదలు ప్రవహించే ప్రాంతాలను ప్రాజెక్ట్ అధికారి ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలతో వరదలపై అవగాహన కల్పించి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా చింతూరు ఐ టి డి ఏ ప్రాజెక్ట్ అధికారి కావూరి చైతన్య మాట్లాడుతూ చింతూరు డివిజన్లోని నాలుగు మండలాల్లో వరద ముంపునకు గురయ్యే బాధితుల కోసం ఎక్కడికక్కడ సహాయక చర్యలు చేపట్టే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వరద ముంపు బాధితుల కోసం సహాయక చర్యల్లో భాగంగా లాంచీలు, కంట్రీ బోట్లు, బియ్యం ఎక్కడికి అక్కడ సిద్ధం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నది ప్రవాహ ప్రాంతంలో ముంపునకు గురయ్యే గ్రామాల ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఏమైనా సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన తెలిపారు. వరద ప్రవాహ ప్రాంతంలోని వృద్ధులకు, గర్భిణీ స్త్రీలను గుర్తించి ముందుగా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాటు చేయుచున్నావని ఆయన తెలిపారు. వరదలు ఎక్కువ వచ్చిన యెడల వరద బాధితుల కోసం పునరావాస కేంద్రాలు కూడా సిద్ధం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాజెక్ట్ అధికారి వెంట తాసిల్దార్ శేఖర్, ఎంపీడీవో మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్ నిజాయితీకి అభినందన

**ఆటోలో ఎక్కిన ప్రయాణికురాలు మర్చిపోయిన నగలు, వస్తువులు, బట్టలు, బ్యాగు తిరిగి అందజేత**

**సంతోషంతో ఆటోడ్రైవర్‌కు ఐదు రూపాయల బహుమతి ఇచ్చిన మహిళ**

**ధవళేశ్వరం ఆటో యూనియన్‌నీ, డ్రైవర్ను,పోలీస్ సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ,సౌత్ జోన్ డి.ఎస్.పి**



**ధవళేశ్వరం, విశ్వంవాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరంలోని ఒక బ్యాంకులో ఉద్యోగిని పనిచేస్తున్న కె.ఎల్ శిరీష 12వ తేదీన తాడేపల్లిగూడెం నుండి వైజాగ్ వెళ్ళు నిమిత్తం ట్రెయిన్ ఎక్కి తన భర్త రాజమ హేంద్రవరం బస్ స్టాండ్ వద్ద ఉన్నందున, రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్లో దిగి, ఆర్టీసీ కాంప్లెక్స్ కు వెళ్ళు నిమిత్తం రైల్వే స్టేషన్ వద్ద ఆటో ఎక్కి సాయంత్రం సుమారు ఏడు గంటల ప్రాంతంలో ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు వెళ్లి ఆటోలో ఉన్న తన బ్యాగులను కిందకి దింపుకొని, ఇంకొక బ్యాగ్ ఆటోలో మర్చి పోయారు. అనంతరం బ్యాగ్ మర్చిపోయిన సంగతి గమనించి తాను వచ్చిన ఆటో కోసం చూడగా అప్పటికే ఆటో అక్కడి నుండి వెళ్లిపోయింది.భార్యాభర్తలు అక్కడ ఎంక్వయిరీ చేసుకుని అనంతరం రాత్రి సుమారు 8:30 గంటల ప్రాంతంలో ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్కు వెళ్లి సి.ఐ. కె.వి.ఎస్. సత్యనారాయణకి ఫిర్యాదు చేయడం జరిగింది.అందులో విలువైన బంగారు వస్తువులు కూడా ఉన్నట్లుగా తెలిపారు. ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ సీఐ ఆర్టీసీ కాంప్లెక్స్ మరియు దారిలో ఉన్నటు వంటి సీసీ కెమెరాలను పరిశీలించి అనంతరం వాట్సప్ గ్రూపులలో మెసేజ్ చేయడం జరిగింది. ధవళేశ్వరం ఆటో యూనియన్ ప్రెసిడెంట్ అయిన గాలి రాధాకృష్ణ తమ యూనియన్ గ్రూపులలో ఈ మెసేజ్ ను సర్కులేట్ చేయడం జరిగింది.శనివారం ఉదయాన్నే ధవళేశ్వరం కంచరలైన్ కు చెందిన ఆటో డ్రైవర్ కురందాసు శ్రీనివాస్ వాట్సాప్ గ్రూపులలో వచ్చిన మెసేజ్ ను చూసి తన ఆటోలో వెనుక పరిశీలించగా ఆ మహిళ విడిచి వెళ్లిన బ్యాగు అందులో భద్రంగా ఉంది.వెంటనే ఈ విషయాన్ని గాలి రాధాకృష్ణ కు తెలియపరిచగా బ్యాగులో పరిశీలించగా బంగారు నగలు,బట్టలు, ఇతర వస్తువులు ఉన్నాయి.వారు వెంటనే ధవళేశ్వరం పోలీస్ స్టేషన్‌కి వచ్చి తెలియపరచడంతో ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్.ఐ.వి క్రాంతికుమార్ ఈ విషయాన్ని ప్రకాష్‌నగర్ పోలీస్ స్టేషన్ సిఐ కి తెలియపరచగా వారిద్వారా సదరు మహిళ మరియు వారి కుటుంబ సభ్యులు ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ కు రావడం జరిగింది. ఆమె తన బ్యాగును మరియు వస్తువులను గుర్తించడం జరిగింది. సదరు బ్యాగ్ లో ఉన్న బట్టలు ఇతర వస్తువులతో పాటు బంగారు వస్తు వులు (1), మంగళ సూత్రాలతో ఉన్న గొలుసు -1, (2) చైను -1 (3) బంగారు గాజులు -4, (4) నల్లపూసల త్రాడు-1, (5) ఉంగరం -1 లను సౌత్ జోన్ డీఎస్పీ ఎం. అంబికా ప్రసాద్ సమక్షంలో ఆ మహిళకు అప్పగించడం జరిగింది. ఎంతో నిజాయితీతో బ్యాగ్ ను, బ్యాగ్ లోనున్న వస్తువులతో సహా పోలీస్ స్టేషన్లో అప్పగించిన ఆటో డ్రైవర్ కురందాసు శ్రీనివాస్ ను జిల్లా ఎస్పీ పీ జగదీష్, సౌత్ జోన్ డీఎస్పీ ఎం. అంబికా ప్రసాద్,బాధిత మహిళ ఆమె కుటుంబ సభ్యులు తదితరులు అభినందించి నారు. నిజాయితీతో వ్యవహరించిన ఆటో డ్రైవర్ శ్రీని వాస్‌కు బాధిత మహిళ ఆమె భర్త కలిసి 5,000- రూపాయలు బహుమతిగా ఇవ్వడం జరిగింది. ధవ ళేశ్వరం పోలీస్ స్టేషన్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో డిఎస్పి ఏం. అంబికా ప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ వి క్రాంతి కుమార్ లతోపాటుగా ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గాలి రాధాకృష్ణ,బాధిత మహిళ శిరీష ఆమె భర్త, వారి పెద్దలు ఆళ్ళ ఆనందరావు డ్రైవర్కి, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

### కళలు మన జీవనాడి

# కళలకు ప్రాధాన్యం ఇవ్వండి

**మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి**

**ఫిలాంత్రోఫిక్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా భారతీయ లలిత కళా ఉత్సవ్ 2024**





**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ ప్రతినిధి :** భారతీయ కళల ద్వారా మన సంస్కృతి సంప్ర దాయాలను ప్రపంచ వ్యాప్తం చేయాలని మాజీ కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాలాచారి అన్నారు. శని వారం హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని ఎన్టీఆర్ ఆడిటోరి యంలో ఫిలాంత్రోపిక్ సొసైటీ అఫ్ ఇండియా వ్యవ స్థాపక అధ్యక్షుడు అద్దంకి రాజా యోనా ఆధ్వర్యంలో భార తీయ లలితకళాఉత్సవ్ వైభవంగా ఏర్పాటు అయ్యింది. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన వేణుగోపాలాచారి మాట్లాడుతూ భారతీయ లలిత కళలు ఎంతో గొప్పవన్నారు. ఆధునిక సమాజంలో కళలను మర్చిపోతున్నారని తద్వారా మానసిక ఒత్తిడికి గురౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళలను నువ్వు బ్రతికిస్తే అవి నిన్ను బ్రతికిస్తాయని వివరించారు. పుడమి సాహితీ వేదిక అధ్యక్షులు డా. చిలుముల బాల్ రెడ్డి సభాధ్యక్షతవహించి మాట్లాడుతూ లలిత కళలు మన జీవనాడి అన్నారు. కళలు మనిషికి సొగసులు అద్దుతాయన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఇండో కెనడా యూత్ అధ్యక్షురాలు రొయ్యూరు ఆశ్రిత మాట్లాడుతూ భారతీయ లలిత కళలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు ఉందన్నారు. ఫిలాంత్రోపిక్ సొసైటీ అధ్యక్షుడు కార్యక్రమం నిర్వాహకులు డా.అద్దంకి రాజా యోనా మాట్లాడుతూ తమ సంస్థ కళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కళాకారులను గుర్తించి తగురీతిన గౌరవించడం ఎంతో అవసరమని తద్వారా మన కళలకు గుర్తింపు లభిస్తుందన్నారు. జ్యోతి ప్రజ్వలనతో సభ ప్రారంభమయ్యింది. ఈ సందర్భంగా ఉభయ తెలుగు రాష్ట్రలకు చెందిన విభిన్న రంగాల్లోని 25 మంది ప్రతిభావంతులకు జాతీయ స్థాయిలో కళా రత్న, విద్యా రత్న, వైద్య రత్న, సేవా రత్న, సంఘ మిత్ర, పర్యావరణ మిత్ర, రైతు మిత్ర పురస్కారాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ధారావత్ బాల సన్ నాయక్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రొయ్యూరు శేషసాయి, సినీ ప్రొడ్యూసర్ మాగంటి ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.




### స్వచ్ఛత పక్వధ వల్కథన్‌గా గార్బేజి ఫ్రీ ఇండియా లో

# ఆదిత్య వాలంటీర్ల ర్యాలీ

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాలల కు చెందిన 150 మంది ఎన్.ఎస్.ఎస్.మరియు యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లు,దీప్తి సొసైటీలి నిర్వహణలో లో కంబాల చెరువు పార్క్ దగ్గర నుండి పుష్కర ఘాట్ వరకు స్వచ్ఛత పక్వధ వల్కథన్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీని ఓఎన్జిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శంతనుదాస్ ప్రారంభించారు.ఓఎన్జిసి కి చెందిన ముఖ్య అతిథులు వాలంటీర్లతో కలిసి ఎవాయిడ్ ప్లాస్టిక్,సేవ్ లైఫ్,క్లీన్ ఇండియా,గ్రీన్ ఇండియా , వంటి నినాదాలతో ర్యాలీని చేయడం జరిగింది. ఈ ర్యాలీ ఆదిత్య డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మరియు ఆదిత్య రెడ్ క్రాస్ కోఆర్డినేటర్స్ డాక్టర్ జి.వి.ఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బి హెచ్.వి. రమాదేవి ,ఆదిత్య సిబ్బంది కె . వి.ఎస్.బి.శాస్త్రి, పి.సాయి క్యాషియర్ రాజు,జయరాం తదితరులు పాల్గొన్నారు. ప్రతిరోజు ఏదో ఒక సేవా కార్యక్రమం కు రూపకల్పన చేసే డా.జి.వి. ఎస్.నాగేశ్వరరావును,ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ డా.ఎన్.సుగుణ రెడ్డి, ప్రిన్సిపాల్స్ సిహెచ్.ఫణి కుమార్ , ఎస్.కె .ఆర్ రెహమాన్ తదితరులు అభినందించారు.

### మందపల్లి శ్రీ మందేశ్వర స్వామి వారి

# దేవాలయంలో పోటెత్తిన జనం



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం, మందపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ మందేశ్వర స్వామి వారి దేవస్థానం నందు శనివారం తైలాభిషేకములు ద్వారా రూ.1,75,015/-లు మరియుఅన్న ప్రసాదం విరాళాలుగా రూ.51,000/-లు మొత్తం వెరసి రూ.2,26,015/- లు ఆదాయం వచ్చినది. కడప వాస్తవ్యులు సాయినాధ సుబ్రహ్మణ్యం స్వామి వారి అన్నప్రసాద విరాళం నిమిత్తం 5116/-చెల్లించినారు అని కె. విజయ లక్ష్మి,సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి తెలియజేశారు.

### స్వర్గీయ సలాది స్వామి నాయుడి జ్ఞాపకార్థం ఉచిత వైద్య శిబిరాన్ని

# ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్** కొత్తపేటలో స్వర్గీయ సలాది స్వామి నాయుడి జ్ఞాపకార్థం వారి కుమారుడు సలాది రామకృష్ణ ఆద్వ ర్యంలో ఆక్యుప్రెజర్ హెల్త్ కేర్ కొత్తపేట వారి సౌజన్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, సలాది రామకృష్ణ,ధర్నాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రఘుదేవపురం నుండి సీతానగరం మండల కేంద్రం వరకు

# రహదారి రోడ్డు అధ్వానం



**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం సీతానగరం మండలంలో రఘుదేవపురం గ్రామం హర్షవర్ధన స్కూల్ సమీపంలో మసీదు దగ్గర రహదారి రోడ్డు మరీ అధ్వానంగా వుండి ప్రధాన రహదారి చెరువును తలపిస్తుండడంతో ద్విచక్ర వాహనాలు వెళ్లేటప్పుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీతానగరం రాజమహేంద్రవరం ప్రధాన రహదారి సుమారు 104కోట్లతో నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేయుటకు గత ప్రభుత్వం పనులను మొదలుపెట్టి కొంతమేర పూర్తి చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ రోడ్డు నిర్మాణంలో భాగంగా మసీదు వద్ద పంట కాలువ ఉండడంతో గత సంవత్సరం కల్వర్టు నిర్మాణం చేపట్టింది కానీ ఇంతవరకు పూర్తిగా కాకపోవడంతో కల్వర్టు ప్రక్కనుండి ఇచ్చిన రోడ్డు పెద్ద గోతులు ఏర్పడి కురుస్తున్న వర్షాలకు నీరు నిలిచి సుమారుగా రెండు అడుగుల గొయ్యి ఏర్పడింది దీంతో ద్విచక్ర వాహనదారులు ఈ గోతుల్లో రాకపోకలకు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీనిపై నాయకులు అధికారులు స్పందించి కల్వర్టుపై నుండి రాకపోకలు జరిగించేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అలాగే నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం మిగిలిన రోడ్డు విస్తరణ పనిని పూర్తిచేసి మండల ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చాలని ప్రజలు కోరుతున్నారు.

### 1370 వ రోజుకు చేరిన స్వర్ణాంధ్ర

# ఉచిత మొబైల్ అన్నదాన సేవలు

**సుమారు 6 లక్షల 30 వేల మంది లబ్ధిదారులు • 14400 వాలంటీర్ల సేవలు**

**8100 పని గంటలు వెచ్చించిన సిబ్బంది • జోరువానలో కూడా కొనసాగిన అన్నదానం**

**స్వర్ణాంధ్ర సేవలకు పలువురి ప్రశంసలు • అన్నార్తుల ఆకలితీర్చేందుకే వ్యయప్రయాసలకోర్చీ నిర్వహణ**




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** స్వర్ణాంధ్ర సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఉచిత మొబైల్ అన్నదాన సేవలు 1370 రోజులకు చేరినట్లు నిర్వాహకులు లైన్ డా.గుబ్బల రాంబాబు తెలిపారు. స్వర్ణాంధ్ర సేవా సంస్థ 26 వసంతాల నిరంతర సేవా ప్రయాణంలో 4 సంవత్సరాల ఉచిత అన్నదాన సేవలో కలిగిన సంతృప్తి ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. అన్నదాన సేవ కు సహకరించిన దాతలకు, నగర ప్రజానీకానికి రాంబాబు ధన్యవాదాలు తెలిపారు. శనివారం మధ్యాహ్నం రాజమండ్రి స్థానిక పుష్కరాల రేవు, అలాగే ప్రభుత్వ ఆసుపత్రి వద్ద జరిగిన అన్నదాన సేవలో రాంబాబు పాల్గొని అవసరార్థులకు స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ కోవిడ్ తదనంతర పరిస్థితుల్లో ఐక్యరాజ్యసమితి పిలుపు మేరకు ప్రపంచవ్యాప్తంగా 40 శాతం మంది ప్రజానీకం రెండో పూట భోజనం లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపిందని అన్నారు.ఈ మేరకు ఒక స్వచ్ఛంద సేవా సంస్థగా స్వర్ణాంధ్ర సేవా సంస్థ నగరంలోని దాతలు, వృదానుల సహకారంతో ఉచిత నిత్యాన్నదాన పథకాన్ని కొనసాగిస్తున్నా మని చెప్పారు.వంటవారు, వడ్డించేవారు, అలాగే స్వీకర్తలకు కూడా రాంబాబు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ అడ్మిన్ అనూప్ కుమార్ జైన్, స్వర్ణాంధ్ర కార్యదర్శి జి గంగాధర్,మేనేజర్ వై హరికృష్ణ,కే ఎర్ని బాబు,ఎండీ ఇలియాస్,ఆటో శేఖర్ ,బద్రి, కె జగదీష్,కే .శ్రీనివాస్,పీ. భరత్ తదితరులు పాల్గొన్నారు.



### తూర్పుగోదావరి జిల్లా నూతన ఎస్పీగా

# డి నరసింహకిషోర్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా నూతన సూపర్ డెంట్ ఆఫ్ పోలీస్‌గా డి.నరసింహ కిషోర్ ను నియమిస్తూ రాష్ట్ర చీఫ్ సెక్రటరి ఆఫ్ గవర్నమెంట్ రాష్ట్ర కార్యాల యం నుంచి ఉత్త ర్వులు జారీచేసింది. ప్రస్తుత ఎస్పీ పీ జగదీష్ ను రాష్ట్ర హెడ్ కోటర్ డిజీపీ కార్యాలయం రిపోర్ట్ చెయ్యాలని ఆదేశాలు జరిచేయడమైనది.నూతన ఎస్పీ త్వరలోనే భాధ్యతలు చేపడతారు అని విశ్వాసనియ సమాచారం ఉందన్నారు.

# జర్నలిస్టుల సమస్యపై వినతి



**నందిగామ, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులకు అనేక సమస్యలున్నాయని వాటిని తక్షమే పరిష్కరించాలని రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథిని జర్నలిస్టు సంఘ నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి జర్నలిస్టుకు న్యాయం చేస్తామని జర్నలిస్టులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టుల సంఘ నాయకులు మాట్లాడుతూ ప్రధానంగా రాష్ట్రంలో జర్నలిస్టుల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉందని, అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్ట్‌కు అక్రెడిటేషన్ మంజూరు చేయాలని అన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఉచితంగా 200 గజాల స్థలాన్ని కేటాయించాలని, జర్నలిస్టులకు రూ.10 లక్షలు ప్రమాదబీమా వర్తింప చేయాలని, జర్నలిస్టు పిల్లలకు 100శాతం ఫీజు రాయితీ ఇవ్వాలని, నందిగామ కేంద్రంగా డివిజనల్ పిఆర్‌ఒ అఫీసును ఏర్పాటు చేయాలని పలు డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని జర్నలిస్టు సంఘ నాయకులు మంత్రికి అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ది న్యూ ఇండియన్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు పి.మీరాహుస్సేన్ ఖాన్, ఎడిటర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు వి.రవిశేఖర్, వివిధ జర్నలిస్ట్ సంఘాల రాష్ట్ర నాయకులు కామరాజు గడ్డ వెంకట్రావు, అకుల వెంకటనారాయణ, పఠాన్ సైదాఖాన్, పంగులూరి వెంకట్రావు, తాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేట బ్రాహ్మణ సంఘ నూతన కార్యవర్గం ఏకగ్రీవం నూతన కార్యవర్గానికి సత్కారం



**కొత్తపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** కొత్తపేటలో శ్రీ గాయత్రి పరమే శ్వర బ్రాహ్మణ సంఘ కళ్యాణ మండపము నందు కీర్తి వేంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా దెందులూరి జగదీశ్వరప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా అజ్జరపు సుబ్బారావు, కోశాధికారిగా కీర్తి వీర వెంకటసత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులుగా వేమవరపు రామకృష్ణ, సహాయకార్యదర్శిగా చావలి సుబ్బరాయ శాస్త్రి, కార్యవర్గసభ్యులుగా కందుకూరి మూరళీధర్, సత్యవాడ సందీప్, ఆచంట విద్యాసాగర్, పట్ట మట్ట రవి, కడియాల వీరవెంకట సత్యనారాయణరావు, తణికెళ్ళ శాస్త్రి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు పూల మాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ అధ్యక్ష కార్యదర్శులు కీర్తి వేంకటేశ్వరరావు, ముసునూరి వేంకటేశ్వరరావు,పూర్వ కోశాధికారి కాకరపర్తి బంగారుబాబు, వేమవరపు మురళి, అయ్యగారి కృష్ణ, కొంపెల్ల శర్మ, నడిమింటి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# తూతూమంత్రం.. తాత్కాలికం..!



రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ : ఓ పక్క నిత్యావసరాల ధరల మోత.. మరోపక్క వర్షాల కష్టనష్టాలు.. జిల్లా వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఇక ఇసుక ధర కొత్త ప్రభుత్వ పాలనలోనూ వీడని కష్టంగానే మారిందనే విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. గోదావరి వరద పోలవరం నిర్వాసితులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. నిత్యావసరాల ధరల మోత మోగుతోంది. అదే సమ యంలో మేమేమీ తక్కువ కాదంటూ కూరగాయల ధరలు భగభగమండుతున్నాయి. దీంతో సామాన్య, మధ్యతరగతి ప్రజానీకం తల్లడిల్లుతున్న సంగతి అందరికీ తెలిసిందే. ఈ క్రమంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా అధికా రులు వర్తకులతో సమావేశాలు నిర్వహించి ధరల నియంత్రణకు సహకరించాలని విజ్ఞప్తులు చేశారు. ఆపై పట్టణాల్లోని రైతుబజార్లలో బియ్యం, కందిపప్పు సబ్సిడీ ధరకు విక్రయించేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి ఆర్భాటంగా ప్రారంభిం చారు. ఇంతవరకూ బాగానే ఉంది. మరి మిగిలిన నిత్యావస రాలు, కూరగాయల ధరల సంగతేంటో అధికారులు, పాలకులే చెప్పాలి. ఈ ప్రత్యేక కౌంటర్లు పట్టణాల్లోనే ఉండడంతో గ్రామీణ ప్రాంత ప్రజలకు ధరల భారం నుంచి ఉపశమనం అందని ద్రాక్షగానే మిగిలింది. ఇప్పటికైనా ప్రభు త్వం రేషన్‌దుకాణాల ద్వారా బియ్యంతో పాటు కందిపప్పు, పంచదార, నూనె వంటి నిత్యావసరాలు సబ్సిడీపై అందిస్తే కచ్చి తంగా ప్రజలంతా ఎంతోకొంత ధరాభా రం నుంచి ఉపశమనం పొందుతారు. అంతేగాని తూతూమంత్రంగా పట్టణాల్లోని రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడం తూతూమంత్రపు చర్యలేనని పరి శీలకులు సైతం వ్యాఖ్యానిస్తు న్నారు. ఇక వర్షాలు డెల్టాలో, మెట్టలో సాగు పనులు ముమ్మరానికి దోహదం చేశాయి. అదే సమయంలో రోడ్లు అధ్వానం, మురుగు డ్రెయిన్లలో సిల్టు తీయకపోవడంతో కొద్దిపాటి వర్షానికే పరిస్థితి ఇబ్బంది కరంగా తయారవుతోంది. ఇదే సమయ ంలో పారిశు ధ్యం క్షీణించ దంతో జనం బెంబేలెత్తు తున్నారు. గ్రామాల్లో జలుబు, జ్వరాలు విజృంభిస్తు న్నాయి. ఈ క్రమంలో అపారిశు ధ్యం వల్ల డయేరియా వంటివి ప్రబలే ప్రమాద ముందని ఆందోళన చెందుతున్నారు. పారిశుధ్య కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలని పంచాయతీలకు ఆదేశాలిచ్చి చేతులు దులుపుకోవడం తప్ప వాటికి నిధులిచ్చి ముందుకు నడిపే ప్రయత్నం పాలకుల వైపు నుంచి పెద్దగా ఉండడం లేదు. ఈ క్రమంలో గ్రామాలు, పట్టణాల్లో పారిశు ధ్య కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టడంతో పాటు డ్రెయినేజీ వ్యవస్థ మెరుగుపర్చడం, పారిశుధ్య కార్మికుల సంఖ్య పెంచడం, డంపింగ్ యార్డుల సమస్య పరిష్కారానికి చర్యలు చేపడితే తాత్కాలిక ఉపశమనంతో పాటు భవిష్యత్తులో సమస్యలకు ఒకింత శాశ్వత పరిష్కారం లభిస్తుందనడంలో ఎటువంటి సందేహమూ లేదు. ఇక గోదావరి వరద పోలవరం నిర్వాసితులకు కంటిమీద కునుకులేకుండా చేస్తోంది. జులై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలు ఎలా గడుస్తాయా అని అక్కడి ప్రజలు బిక్కుబిక్కు మంటూ కాలం గడుపుతున్నారు. ముందస్తు చర్యల్లో భాగంగా కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు నిత్యావసర సరుకులు జిల్లా అధికారులు తరలించి నిల్వ పెట్టారు. ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆ రెండు మండలాల్లో పర్యటించి గోదావరి వరదొచ్చినా ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. అంతవరకూ బాగానే ఉంది. అయితే ఈ సమస్య నుంచి తమకు శాశ్వత విముక్తి ఎప్పుడని పోలవరం నిర్వాసితులంతా ఆశగా ఎదురుచూస్తు న్నారు. తమకు పరిహారం, ప్యాకేజీ ఇచ్చి పునరావాసం కల్పిస్తే ముంపు గ్రామాల్లో ఎందుకు ఉంటామని ప్రశ్నిస్తున్నారు. ఆ దిశగా చంద్రబాబు ప్రభుత్వం ఏ మేరకు చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి. ఇక ఇసుక సమస్య జిల్లా వాసులను వీడడం లేదు. తవ్వకం, ఎగుమతి ఛార్జీలతోపాటు రవాణా ఛార్జీలు నిర్మాణదా రులకు భారంగా మారాయనేది స్పష్టం. వాటిని తగ్గించేలా చర్యలు చేపట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మండల కేంద్రాల్లో ఇసుక డంప్‌లు ఏర్పాటు చేసి వినియోగదారులకు అందిస్తే వినియోగదా రులకు కొంతభారం తగ్గే అవకాశం ఉంటుందని పలువురు సూచిస్తున్నారు. ఇక పశ్చిమగోదావరి జిల్లాలో ఇసుక డంప్ యార్డుల్లో మినహా ర్యాంపుల్లో ఇసుక అందుబాటులో లేకపోవడం అక్కడి వినియోగదారులకు ఇబ్బందిగా మారింది. త్వరలోనే పాలకులు ఈ సమస్యలను పరిష్కరిస్తే జనానికి ఇసుక కష్టాలు, భారం నుంచి విముక్తి లభించే అవకాశం ఉంది.

# వర్షం జోరు.. జనం బేజారు..!

**'పశ్చిమ'లో 41.3, ఏలూరు జిల్లాలో 21.7 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదు**

**వర్షాలతో ఖరీఫ్ నారుమడులు, నాట్లపై ప్రభావం-ఆందోళనలో రైతులు**

**ఎగువన భారీ వర్షాలతో గోదావరికి వరదపోటు**

**'పోలవరం' ఎగువ కాపర్ డ్యామ్ వద్ద 27 మీటర్లు దాటిన నీటిమట్టం : దిగువకు లక్ష క్యూసెక్కుల నీరు విడుదల**



**ఏలూరు, విశ్వంవాయిస్ న్యూస్**

గడిచిన 24 గంటలుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షంతో రెండు జిల్లాల ప్రజానీకం బెంబేలెత్తుతోంది. శనివారం ఉదయానికి 'పశ్చిమ'లో 41.3 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమో దవ్వగా ఉండి మండలంలో 67.2, యలమంచిలిలో 64.6 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. ఏలూరు జిల్లాలో 21.7 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. కొయ్యలగూడెంలో 54.6, వేలేరుపాడులో 46 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ వర్షం కురుస్తుండటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. ప్రస్తుతం రెండు జిల్లాల్లోనూ ఖరీఫ్ సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. 80 శాతానికిపైగా నారుమడులు పూర్తవ్వగా, నాట్లు సైతం ముమ్మరంగా వేస్తున్నారు. ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుండటంతో నారుమడులు, నాటిన నాట్లు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉంది. మరో రెండు రోజులు ఇలాగే వర్షం కురిస్తే ముంపు సమస్య తప్పదని రైతులు చెబుతున్నారు. ఇప్పటికే నారుమడి, నాట్లు, దుక్కు వంటి ఖర్చుల కింద ఎకరాకు రూ.పది వేలకుపైగా రైతులు పెట్టుబడులు పెట్టారు. ఈ దశలో నారుమడులుగాని, నాట్లుగాని దెబ్బతింటే రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడనుంది. నారుమడులు ముంపునకు గురైతే నారు సమస్య ఏర్పడుతుందని రైతులు కలత చెందుతున్నారు. మరోపక్క ఎగువ రాష్ట్రం మహారాష్ట్రలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో గోదావరికి వరద నీరు పెద్దఎత్తున చేరుతోంది. శనివారం సాయంత్రం ఆరు గంటలకు ఎగువ కాపర్ డ్యామ్ వద్ద 27.180 మీటర్లకు నీటిమట్టం చేరింది. దీంతో దాదాపు లక్ష క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఎగువ కాపర్ డ్యామ్ వద్ద 30 మీటర్లకు నీటిమట్టం చేరితే కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో రహదారులపైకి వరదనీరు చేరనుంది. దీంతో దాదాపు 20కుపైగా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడనుంది. కొయిదా, గొమ్ముగూడెం వంటి గ్రామాలను వరద నీరు చుట్టుముట్టే పరిస్థితి రానుంది. దీంతో విలీన మండలాల్లోని గ్రామాలకు వరద ఇబ్బందులు తలెత్తే ప్రమాదం పొంచి ఉంది. గడిచిన రెండేళ్లుగా వరదలకు కుక్కునూరు, వేలేరుపాడు మండలాల ప్రజలు తీవ్రంగా సతమతమవుతున్నారు. పునరావాస శిబిరాల్లో, కొండలు, గుట్టలపై నెలలు తరబడి తలదాచుకుంటున్నారు. గతానుభవాలను గుర్తు చేసుకుని గోదావరి వరద పేరు చెబితే అక్కడి ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్న పరిస్థితి నెలకొంది. అదే సమయంలో ఈ మండలాల్లో పంటలు వేయాలంటే రైతులు జంకుతున్నారు. వరదొస్తే పంటలు ముంపునకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని, తీవ్రంగా నష్టపోతామనే ఆందోళనలో రైతులు ఉన్నారు. జులై, ఆగస్టు నెలలు గడిచేవరకూ వరద భయం పొంచి ఉండటంతో అక్కడి జనంలో హైటెన్షన్ కొనసాగుతోంది.



## క్షతగాత్రులకు చెక్కులు పంపిణీ

**జగ్గయ్యపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** అల్ట్రాటెక్ సిమెంట్ కర్మాగారంలో ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులకు ఆంధ్రా ఆసుపత్రిలో నందిగామ ఆర్‌డిఒ ఎ.రవీంద్రరావు చెక్కులను శనివారం అందజేశారు. రవికుమార్ విశ్వకర్మ (జార?ండ్), అరవింద్ యాదవ్ (యూపీ), శుభం సోమి (యూపీ), జి.కుమార్ (యూపీ), దినేష్ కుమార్ (యూపీ), నాగేంద్ర చౌరాసియా (యూపీ), వివేక్ సింగ్ (బీహార్)లకు సంబంధించి ఏడుగురి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులు అందించారు. ఎపికి చెందిన వారికి ఇప్పటికే పరిహారం అందజేయగా, ఇతర రాష్ట్రాలకు చెందిన వారికి పరిహారం అందించారు.

## పోల్‌రాజ్ కాలువకు తాగునీరు విడుదల



**ముదినేపల్లి, విశ్వంవాయిస్ న్యూస్ :** మండలంలోని ప్రధాన పంటకాల్వలో ఒకటైన పోల్‌రాజ్ పంట కాలువకు జల వనరుల శాఖాధికారులు తాగునీటిని విడుదల చేశారు. శుక్రవారం ఉదయం గుడ్లవల్లేరు లాకుల వద్ద నీటిని విడుదల చేయగా సాయంత్రానికి ముదినేపల్లి మండలంలోని నీరు ప్రవేశించింది. ప్రస్తుతం కాలువలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. 340 క్యూసెక్కుల నీటిని పోల్‌రాజ్ కాలువకు విడుదల చేశారు. నియోజవర్గంలో దాదాపు అన్ని గ్రామాల్లో మంచినీటి చెరువులు అడుగంటడంతో తాగునీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. దీంతో జల వనరుల శాఖాధికారులు మొదట ప్రాధాన్యతగా మంచినీటి చెరువులు నింపుకునేందుకు తాగునీటిని విడుదల చేశారు. కాలువలకు తాగు నీరు విడు దల చేసి రెండు నెలలు కావచ్చింది. దీంతో మంచినీటి చెరు వులు అడుగంటి నీరు పసర్లుగా మారాయి. పసర్ల నీటితో ఇప్పటివరకు జనం తీవ్ర అవస్థలు పడ్డారు. కాలువల ద్వారా తాగునీరు విడుదల చేయడంతో పంచాయతీ కార్య దర్శులు మంచినీటి చెరువులను నింపుకునేందుకు తగిన ఏర్పాట్లు చేసు కుంటున్నారు. ప్రస్తుతం గత రెండు రోజులుగా మండలంలో వర్షాలు పడటంతో రైతులకు నీటి అవసరత తగ్గింది.

# ప్రజోపయోగ కార్యక్రమాలకు చేయూతనందించాలి

**కక్షసాధింపు చర్యలు సరికావు.. శాంతివనం శ్మశానవాటికను పరిశీలించిన ఎంఎల్ఎ బడేటి చంటి**



**ఏలూరుసిటీ, విశ్వంవాయిస్ న్యూస్ :** వ్యక్తిగత రాగద్వేషాలకు అతీతంగా ప్రజోపయోగ కార్యక్రయాలకు చేయూతనందించాల్సిన ప్రజాప్రతినిధులు కేవలం కక్షసాధింపు చర్యగా ప్రజలకు ఉపయోగపడే వాటిని విధ్వంసం చేయడం ప్రజాగ్రహానికి గురి చేస్తుందన్న వాస్తవాన్ని గుర్తించాలని ఏలూరు ఎంఎల్ఎ బడేటి చంటి అన్నారు. ప్రజలకు సేవ చేయాలన్న ఉన్నత ఆశయంతో ముందుకొచ్చే స్వచ్ఛంధ సంస్థలకు చేయూత అందించాలి కాని వారిని ఇబ్బందుల పాలు చేసి తద్వారా ప్రజలకు ఇబ్బందులు సృష్టిస్తే చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. ఏలూరు అశోక్ నగర్ బ్రిడ్జి వద్ద ఉన్న శాంతివనం శ్మశాన వాటికను శనివారం ఆయన పరిశీలించారు. ఈ శాంతివనంలో ప్రజలకు ఉపయోగపడే రీతిలో ఫ్లాష్ స్వచ్ఛంద సంస్థ ఎన్నో కార్యక్రమాలను నిర్వహించింది. అయితే గత ప్రభుత్వ హయాంలో ఫ్లాష్ స్వచ్ఛంద సంస్థపై కన్నెర్రజేసిన మాజీ ప్రజాప్రతినిధి ప్రజలకు ఉపయోగపడే కట్టడాలను కార్పొరేషన్ అధికారులతో కూల్చివేయించారు. అప్పటినుంచి ఈ వ్యవహారం కోర్టులో నడుస్తోంది. కాగా శనివారం శ్మశానవాటికను పరిశీలించిన ఎంఎల్ఎ బడేటి చంటి పూర్తి వివరాలను ఫ్లాష్ టీంను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఆవరణలో మొక్కలు నాటి ట్రీ గార్డ్స్ ఏర్పాటుచేశారు. అనంతరం ఎంఎల్ఎ మాట్లాడుతూ దాదాపు వందేళ్ల చరిత్ర ఉన్న శ్మశానవాటికలో 20 ఏళ్ల క్రితం ఫ్లాష్ స్వచ్ఛంద సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేపట్టి, ప్రజలకు ఉపయుక్తంగా ఉండేలా తీర్చిదిద్దిందని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా ఫ్లాష్ సంస్థ నిర్వాహకులు యర్రంశెట్టి శ్రీనివాస్ దాతల సహకారంతో ఈ శ్మశానవాటికను అందరికీ ఉపయోగంలో ఉండేలా తీర్చిదిద్దారన్నారు. శ్మశానవాటిక ఆవరణలో శవ పేటికలు, వాహనాలు అందుబాటులో ఉంచి, ఎవరు ఫోన్ చేసినా వారికి పంపేవిధంగా చర్యలు తీసుకున్నారన్నారు. అయితే 2022 నవంబర్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి మాజీ ప్రజాప్రతినిధి హాజరయ్యారని, ఆ సమయంలో తనకు అవమానం జరిగిందని మనసులో పెట్టుకున్న ఆయన కక్షసాధింపు చర్యగా కార్పొరేషన్ అధికారులను పంపి, శ్మశానవాటిక ఆవరణలో ఉన్న షెడ్డును కూల్చివేయడంతో పాటు శవపేటికలు, వాహనాలకు నష్టం చేకూర్చారన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలకు చేయూతనందించాలే తప్పా ఈ విధంగా తన స్వార్థ ప్రయోజనం కోసం సంస్థను నష్టపరచాలని ప్రజలకు ఇబ్బందులు సృష్టించడం భావ్యం కాదన్న విషయం మాజీ ప్రజాప్రతినిధి విస్మరించడం బాధాకరమన్నారు. భవిష్యత్తులో ఇటువంటి వాటికి ఎవరూ పాల్పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, శాంతివనాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఎంఎల్ఎ చెప్పారు. ఇప్పటికే ఈ విధ్వంసం విషయం సిఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ దృష్టికి వెళ్లిందని, వారు కూడా విస్మయం వ్యక్తం చేశారని చెప్పారు. శాంతివనం పునరుద్ధరణకు వారు కూడా పూర్తి సహకారం అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, ఎఎంసి మాజీ ఛైర్మన్ పూజారి నిరంజన్, ఆర్‌ఎన్‌ఆర్.నాగేశ్వరరావు, వేగి ప్రసాద్, పేటేటి పాండురంగారావు పాల్గొన్నారు.

# బాల్యం నుండి విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించాలి




**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** బాల్యం నుండి విద్యార్థులకు ప్రకృతి వ్యవసాయం పట్ల అవగాహన కల్పించేందుకు పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రకటించారు. జిల్లాలో పాఠశాలల్లో కిచెన్ గార్డెన్స్ విధానం అమలు గురించి శుక్రవారం ఉయ్యూరు విశ్వశాంతి విద్యాలయంలో నిర్వహించిన కార్యశాలలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ స్థానిక క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ గా పాల్గొని మాట్లాడుతూ %౮% జిల్లాలోని 100 పాఠశాలల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో కిచెన్ గార్డెన్స్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం పై అవగాహన కల్పించేందుకు గురువారం మచిలీపట్నంలో, ఈరోజు ఉయ్యూరులో కార్యశాలలు ఏర్పాటు చేయగా, శనివారం గుడివాడలో కార్యశాల నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యవసాయ ఆధారిత కఋష్ణ జిల్లాలో రైతులు తాము పండిస్తున్న పంటలకు సరైన ఆదాయం పొందలేక, రసాయనిక ఎరువులు వాడకం అధికమై భూసారం తగ్గడం వలన దిగుబడులు సరిగా పొందలేక రైతులు నష్టపోతున్నారని, తద్వారా నాణ్యమైన ఆరోగ్యకరమైన ఆహారం లభించక ప్రజలు వ్యాధుల బారినపడాల్సిన పరిస్థితులలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ప్రకృతి వ్యవసాయం చేపట్టడం ద్వారా రసాయన ఎరువుల వాడకం తగ్గించి జీవ ఎరువులు వాడకం వలన భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు. ఈ విధానాలపై విద్యార్థులకు చిన్నతనం నుంచి అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రకృతి వ్యవసాయం వైపు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఉద్దేశంతోనే ప్రకృతి వ్యవసాయంపై చిన్నతనం నుండి పిల్లలకు తెలియజేయాలనే సత్సంకల్పంతో పాఠశాల స్థాయి నుండి పెరటి తోటల పెంపక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం గురించి పిల్లలకు తెలియజేయడం ద్వారా వారు స్వగ్రామాలకు వెళ్లినప్పుడు వారి ద్వారా గ్రామాల్లో నెమ్మదిగా మార్పు రావడం జరుగుతుందన్నారు. తొలి దశలో రైతు సాధికార సంస్థల పరిధిలో ఉన్న పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. చిన్నతనం నుండి పిల్లలకు విత్తన శుద్ధి, ఘన, ద్రవ, బీజామృతాలు అంటే ఏమిటి వాటి వలన మొక్కలు ఎంత బాగా పెరుగుతాయనే విషయం పైన వారికి అవగాహన కలిగించాలన్నారు. ఖాళీ పిరియడ్లలో విద్యార్థులకు ఈ కార్యక్రమం పైన సంపూర్ణ అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమాన్ని భారంగా భావించక, ఇదొక మంచి అవకాశంగా, బాధ్యతగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. జిల్లాలో మోపిదేవి జడ్పీ పాఠశాలలో ప్రకృతి వ్యవసాయం ద్వారా పెరటి తోటల పెంపకం చేపట్టి సక్సెస్ అయ్యారని, ప్రధానో పాధ్యాయురాలు తమ అనుభవాలు కార్యశాలలో వివరించాలని సూచించారు. వ్యవసాయ శాఖ ఏడి పార్థసారథి ప్రకృతి వ్యవసాయంపై జరిగిన కార్యశాలలో అవగాహన కల్పించారు.



## జిఓ ప్రతుల దహనం

**జగ్గయ్యపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** జిఒ నెంబరు 54ను రద్దు చేయాలని ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ సంబంధిత ప్రతులను యుటిఎఫ్ ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. టీచర్స్ కో ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో యుటిఎఫ్ రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఈ కార్య్ర కమం నిర్వహించారు. యుటిఎఫ్ నాయకులు ఎం.కృష్ణయ్య, జి.పల్లవి, జి.ముక్తేశ్వరరావు, కె.హనుమంతరావు, వి దుర్గాప్రసాద్, ఎస్‌వి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## షాబాజ్‌కు ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్




**నందిగామ, విశ్వంవాయిస్ న్యూస్ :** నందిగామకు చెందిన ప్రొఫెషనల్ ఎరోబిక్ ట్రైనర్ మహమ్మద్ నూరుద్దీన్ కుమారుడు సఫాన్ షాబాజ్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్ కైవసం చేసు కున్నారు. శనివారం ఢిల్లీలో జరిగిన సైన్స్ ఎగ్జిబిషన్ కార్యక్రమం లో సఫాన్ షాబాజ్ మంచి ప్రతిభ కనబరచి ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించాడు. 'హ్యాజ్ పవర్ సేవింగ్ సిస్టం బై సోలార్' (సోలార్ కరెంట్‌ని ఉపయోగించి డొమెస్టిక్, గవర్నమెంట్, అగ్రికల్చర్ ఈ మూడు సెక్టార్స్‌లో పవర్ ఆదా చేయు విధానంపై షాబాజ్ నైపుణ్యం ప్రదర్శించారు. షాబాజ్ నందిగామ శ్రీవిద్య విద్యాలయం , సీబీఎస్సీ, పల్లగిరిలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. సఫాన్ షాబాజ్ 2023 నవంబర్ నెలలో విజయవాడ నలంద స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్‌లో ప్రథమస్థానం సాధించి జాతీయస్థాయికి ఎంపికైన విషయం మనకు తెలిసిందే. సఫాన్ షాబాజ్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డు సాధించటం పట్ల నందిగామ ప్రముఖులు, ఎరోబిక్స్ సభ్యులు, జిమ్ సభ్యులు, వాకర్స్ హర్షం వ్యక్తం చేశారు.

సినీ వాయిస్ CINEMA

# మెంటలెక్కిస్తున్న మహేష్



సూపర్ స్టార్ మహేష్ లో ఇప్పుడెన్నో ఛేంజెస్ కనిపిస్తున్నాయి. ఒకప్పుడు రిజర్వ్డ్ గా ఉండే మహేష్ ఇప్పుడెంతో ఎనర్జీని చూపిస్తున్నారు. ముఖ్యంగా చాలాకాలం వరకూ ఫ్యామిలీ ఫంక్షన్లు తప్ప బయట వేడుకల్లో ఎక్కడా కనిపించేవారు. కానీ ఇప్పుడు అలాంటి భేషజం లేకుండా హాజరవుతున్నారు. బంధువర్గం, స్నేహితుల ఇళ్లలో వేడుకలు జరుగుతుంటే ఫ్యామిలీతో తప్పకుండా హాజరవుతున్నారు. వాళ్లతో కలిసిపోయి సరదా వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. ఇటీవలే మహేష్ కుటుంబానికి సంబంధించిన ఈవెంట్ లో తళుక్కున మెరిసారు. ఆ తర్వాత మళ్లీ నిన్నటి రోజును అంబానీ ఇంట జరిగిన వివాహ వేడుకకు సతీసమేతంగా హాజరైన సంగతి తెలిసిందే. భార్య నమ్రత శిరోద్కర్ , కుమార్తె సితార తో కలిసి అనంత్ అం బానీ-రాధిక మర్చంట్ వివా హానికి హాజ రైన నూతన వధువరులను ఆశీర్వదిం చారు. ఈ పెళ్లి కోసం మహేష్ ఎంతో ప్రత్యేకంగా హైలైట్ అయ్యారు. బ్లూ కలర్ పైజామా షూట్ లో మహేష్ ఎంతో మనోహరంగా ముస్తాబయ్యారు. అతడి లాంగ్ హెయిర్ స్టైల్ డ్రెస్ ని పర్ఫెక్ట్ గా మ్యాచ్ చేసింది. హెయిర్ స్టైల్...శరీర కొలతలకు తగ్గ పర్ఫెక్ట్ ఔట్ ఫిట్ లో ఆకర్షణీయంగా కనిపిస్తున్నారు. ఇంతవరకూ మహేష్ ఏ ఈవెంట్ కోసం ఇలాంటి దుస్తులు ధరించింది లేదు. ఎలాంటి ఈవెంట్కి వెళ్లినా క్యాజువల్స్ లోనే హాజరవుతారు. కానీ ఇది అంబానీ ఇంట పెళ్లి కావడంతో ప్రత్యేకంగా డిజైనర్ షూట్ లో మెరిసారు. మహేష్ బ్యూటీకి నెటి జనులంతా ఫిదా అవుతున్నారు అతడి బ్యూటీని ఉద్దేశించి ఆసక్తికర పోస్టులు పెడుతున్నారు.



# అందాల సికిందర్ సైడ్ యాంగిల్



షో బుల్లి తెరపై తన అందాల ప్రదర్శణ కారణంగా సుదీర్ఘ కాలంగా గ్లామర్ ఇండస్ట్రీలో సందడి చేస్తున్న ముద్దుగుమ్మ అందాల షామా సికిందర్ బుల్లి తెరపై తన అందాల ప్రదర్శణ కారణంగా సుదీర్ఘ కాలంగా గ్లామర్ ఇండస్ట్రీలో సందడి చేస్తున్న ముద్దుగుమ్మ అందాల షామా సికిందర్. బుల్లి తెర నుంచి వెండి తెర ఆ తర్వాత సోషల్ మీడియా ఇలా అన్ని చోట్ల కూడా షామా సికిందర్ తన అందాలతో అన్ని వర్గాల వారిని ఎంటర్ టైన్ చేస్తూ వస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్‌గా ఎక్కువ సినిమాలు చేయకున్నా కూడా బాలీవుడ్ సీనియర్ హీరోయిన్స్ రేంజ్ లో ఈమెకి గుర్తింపు ఉంది అనడంలో సందేహం లేదు. నాలుగు పదుల వయసులో కూడా పాతికేళ్ల పడుచు అమ్మాయి అన్నట్లుగా అందాల విందు చేస్తున్న ఈ అమ్మడికి నెటిజన్స్ ఫిదా అవుతూనే ఉన్నారు. తాజాగా మరోసారి సోషల్ మీడియా ద్వారా తన ఫాలోవర్స్ కి మరియు అభిమానులకు అందాల కన్నుల విందు ఇచ్చింది. ఈసారి సైడ్ యాంగిల్ లో షామా సికిందర్ అందాల ఫోటోలను షేర్ చేయడం ద్వారా చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయిలో అందాల విందు చేస్తున్న షామా సికిందర్ వెబ్ సిరీస్ ల్లో నటిస్తే బాగుంటుంది అనే అభిప్రాయంను చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. కానీ ఆమె మాత్రం నటన పై ఎక్కువగా శ్రద్ద పెట్టడం లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదే అందాల ప్రదర్శన కంటిన్యూ చేస్తే ముందు ముందు కూడా సోషల్ మీడియాలో ఈమె బాలీవుడ్ స్టార్ హీరోయిన్స్ రేంజ్ లో ఫాలోయింగ్ మరియు రీచ్ ని సొంతం చేసుకునే అవకాశం ఉందంటూ సోషల్ మీడియా విశ్లేషకులు అంటున్నారు.

## దసరాకి వెట్టేయాన్

జ్ఞాన్ వేల్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సూపర్ స్టార్ రజనీకాంత్ 170వ చిత్రం వెట్టేయాన్ జ్ఞాన్ వేల్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. ఇక సినిమాపై ఎలాంటి అంచనాలున్నాయో చెప్పాల్సిన పనిలేదు. జైభీమ్ సినిమాతో జ్ఞాన్ వేల్ రేంజ్ మారిపోయింది. గొప్ప సందేశాత్మక చిత్రాన్ని తెరకెక్కించి విమర్శకుల ప్రశంసలందుకున్నారు. ఈ సక్సెస్ చూసి రజనీకాంత్ పిలిచి మరీ అవకాశం ఇచ్చారు. దీంతో ఇద్దరు పెద్ద సంచనలం చేస్తున్నారా? అంచనాలు అభిమానుల్లో బలంగా కనిపిస్తున్నాయి. ఫస్ట్ లుక్ పోస్టర్..ఇతర ప్రచార చిత్రాలతో సినిమాకి మంచి బజ్ క్రియేట్ అయింది. అయితే ఇంతవరకూ సినిమా రిలీజ్ తేదీ మాత్రం ప్రకటించలేదు. షూటింగ్ పూర్తిచేసుకున్నా రిలీజ్ తేదీపై క్లారిటీ లేకపోవడం ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో రిలీజ్ తేదీపై రజనీకాంత్ అల్టిమేటం జారీ చేసినట్లు తెలుస్తోంది. ఎట్టి పరిస్థితుల్లో చిత్రాన్ని దసరా కానుకగా ఆక్టోబర్ లో రిలీజ్ చేయాలని అన్నారుట. అప్పటికల్లా అన్ని పనులు పూర్తి చేసి నెల రోజుల ముందుగానే సినిమాని జనాల్లోకి తీసుకెళ్లేలా ప్రచార కార్యక్రమాలు కూడా చేద్దామని ప్రామిస్ చేసారుట. ప్రస్తుతం టీమ్ ఈ రిలీజ్ తేదీపైనే పనిచేస్తున్నట్లు సమాచారం. సూపర్ స్టార్ చెప్పారంటే చేయాల్సిందే. అందులో ఎలాంటి మార్పు ఉండదు. సినిమాపై రజనీకాంత్ ఇంత పట్టుదతో ఉన్నారంటే? వెట్టేయాన్ తో ఏదో మ్యాజిక్ చేయబోతున్నారు? అన్న అంచనాలు మరింత బలపడుతున్నాయి. ప్రస్తుతం చెన్నైలోనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేసే అవకాశం ఉంది. అంటే చిత్ర యూనిట్ కి గట్టిగా మూడు నెలల సమయం చేతిలో ఉంది. ఈలోగా అన్ని ముగించుకుని రజనీ ముందుకు వెళ్లాలి. ఈ చిత్రాన్ని లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది.

క్రీడా వాయిస్

# అంతిమ్‌కు 4, అమన్‌కు 7వ ర్యాంక్

## పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ సీడింగ్ విడుదల



పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో భారత మహిళా రెజ్లర్లు అంతిమ్ పంగల్, అమన్ షెహ్రావత్‌లకు సీడింగ్ దక్కాయి. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్(యుడబ్ల్యుడబ్ల్యు) ప్రకటించిన తాజాగా ర్యాంకింగ్స్ 53కిలోల విభాగంలో అంతిమ్ 4వ ర్యాంక్‌లో నిలువగా.. అమన్ షెహ్రావత్ 57కిలోల విభాగంలో 7వ ర్యాంక్ దక్కింది. అంతిమ్ పతకం నెగ్గే క్రమంలో ఆమె టాప్‌సీడ్ లూసియా (ఈక్వెడార్), 5వ సీడ్ మారియా(గ్రీస్), 8వ సీడ్ ఆండ్రీవా(రొమేనియా) ల ను ఓడించాల్సి ఉంది. ఇక అమన్ స్వీడన్‌కు చెందిన 2వ సీడ్ ఎమ్మా మాల్మ్‌గ్రీన్, 3వ సీడ్ అకారి(నైజీరియా), 6వ సీడ్ క్రిస్టియానా(చైనా)తో పాటు 7వ సీడ్ క్విన్‌యూ(చైనా)ను చిత్తుచేస్తేనే పతకం దక్కనుంది. 2సార్లు ప్రపంచ రెజ్లింగ్ పోటీల కాంస్య పతక విజేత వినేశ్ పోగాట్ ఈ ఒలింపిక్స్‌కు దూరంగా ఉంది.

# ఓపెనర్లే బాదేశారు



హరారే: జింబాబ్వే పర్యటనలో ఉన్న టీమిండియా యువ జట్టు అంచనాలకు మించి రాణిస్తోంది. శనివారం జరిగిన నాల్గో టి20లో టీమిండియా ఏకంగా 10 వికెట్ల తేడాతో జింబాబ్వేపై ఘన విజయం సాధించింది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వేను నిర్ణీత 20ఓవర్లలో 7 వికెట్లకు 152 పరుగులకే పరిమితం చేసింది. కెప్టెన్ సికిందర్ రాజా(46బీ 28బంతుల్లో 2ఫోర్లు, 3సిక్సర్లు) రాణించాడు. తొలుత జింబాబ్వే ఓపెనర్లు మదివెరే, మరుమని తొలి వికెట్‌కు 63పరుగులు జోడించి శుభారంభం అందించారు. టీమిండియా బౌలర్లలో ఖలీల్ అహ్మద్‌కు రెండు, తుషార్ దేశ్ పాండే, వాషింగ్టన్ సుందర్, అభిషేక్ శర్మ, శివమ్ దూబేకు ఒక్కో వికెట్ దక్కాయి. ఆ లక్ష్యాన్ని టీమిండియా 15.2ఓవర్లలో ఛేదించింది. .జైస్వాల్(93), శుభ్‌మన్(58) వికెట్ పడకుండా మ్యాచ్‌ను ముగించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ జైస్వాల్‌కు లభించింది.

జింబాబ్వే ఇన్నింగ్స్: మధవెరె (సి)రింకు సింగ్ (బి)దూబే 25, మరుమణి (సి)రింకు సింగ్ (బి)అభిషేక్ శర్మ 32, బెన్నెట్ (సి)జైస్వాల్ (బి)సుందర్ 9, సికిందర్ రాజా (సి)శుభ్‌మన్ 9బి)తుషార్ దేశ్‌పాండే 46, క్యాంప్‌బెల్ (రనౌట్)బిష్ణోరు 3, మయర్స్ (సి అండ్ బి)ఖలీల్ అహ్మద్ 12, మధండే (సి)రింకు సింగ్ (బి)ఖలీల్ అహ్మద్ 7, ఫిరాజ్ అక్రమ్ (నాటౌట్) 4, అదనం 14. (20 ఓవర్లలో 7వికెట్ల నష్టానికి) 152పరుగులు. వికెట్ల పతనం: 1/63, 2/67, 3/92, 4/96, 5/141, 6/147, 7/152 బౌలింగ్: ఖలీల్ అహ్మద్ 4-0-32-2, దేశ్‌పాండే 3-0-30-1, బిష్ణోరు 4-0-22-0, సుందర్ 4-0-32-1, అభిషేక్ శర్మ 3-0-30-1, దూబె 2-0-11-1.

ఇండియా ఇన్నింగ్స్: జైస్వాల్ (నాటౌట్) 93, శుభ్‌మన్(నాటౌట్) 58, అదనం 5.(15.2ఓవర్లలో) 156పరుగులు. బౌలింగ్: నరవా 3-0-27-0, ముజరబాని 3.2-0-25-0, ఛటారా 2-0-23-0,

# భారత్- పాకిస్తాన్ టైటిల్ పోరు




వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2024 టోర్నీ ఫైనల్లో ఇండియా ఛాంపియన్స్, పాకిస్తాన్ ఛాంపియన్స్ తలపడనున్నాయి. శుక్రవారం జరిగిన రెండో సెమీఫైనల్లో 86 పరుగుల తేడాతో ఆసీస్‌ను ఓడించి భారత్ ఫైనల్‌కు రాగా.. తొలి సెమీస్‌లో వెస్టిండీస్‌ను ఓడించి పాక్ తుది పోరుకు అర్హత సాధించింది. ఈ రోజు బర్మింగ్‌హామ్ వేదికగా భారత్- పాకిస్థాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీలో భారత్-పాక్ టీమ్స్ మధ్య ఇది రెండో మ్యాచ్.. అంతకు ముందు భారత్‌పై పాకిస్థాన్ 68 రన్స్ తేడాతో విజయం సాధించింది.

**తుది ఫైనల్ జట్లు** : టీమిండియా ఛాంపియన్స్ జట్టు: యువరాజ్ సింగ్ (కెప్టెన్ ), రాబిన్ ఉతప్ప (వికెట్ కీపర్), అంబటి రాయుడు, సురేష్ రైనా, యూసుఫ్ పఠాన్, ఇర్ఫాన్ పఠాన్, గురుకీరత్ సింగ్ మాన్, పవన్ నేగి, వినరు కుమార్, హర్భజన్ సింగ్, ధవల్ కులకర్ణి, రాహుల్ శుక్లా, ఆర్పీ సింగ్, నమన్ ఓజా, సౌరభ్ తివారీ, అనురీత్ సింగ్, రాహుల్ శర్మ పాకిస్తాన్ ఛాంపియన్స్ జట్టు: యూనిస్ ఖాన్ (కెప్టెన్), షాహిద్ అఫ్రిది, మిస్బా-ఉల్-హక్, కమ్రాన్ అక్మల్ (వికెట్-కీపర్), షర్జీల్ ఖాన్, సోహైబ్ మక్సూద్, షోయబ్ మాలిక్, అమీర్ యామిన్, సొహైల్ తన్వీర్, వహాబ్ రియాజ్, సోహైల్ ఖాన్, అబ్దుల్ రజాక్, తౌఫీక్మర్ మహ్మద్ హాఫీజ్, యాసర్ అరాఫత్, సయీద్ అజ్మల్, ఒమర్ అక్మల్, తన్వీర్ అహ్మద్

# వింబుల్డన్ విజేత క్రేజికోవా

## ఫైనల్లో 7వ సీడ్ పౌలినిపై గెలుపు.. నేడు పురుషుల సింగిల్స్ ఫైనల్




వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ మహిళల సింగిల్స్ టైటిల్‌ను 31వ సీడ్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన బార్బోరా క్రేజికోవా చేజిక్కించు కుంది. శనివారం జరిగిన మూడుసెట్ల హెూరాహెూరీ ఫైనల్లో క్రేజికోవా 7వ సీడ్ జాస్మినే పౌలిని (ఇటలీ)పై విజయం సాధించింది. ఉత్కంఠభరి తంగా సాగిన ఫైనల్లో క్రేజికోవా 6-2, 2-6, 6-4తో పౌలినిని చిత్తుచేసింది. నిర్ణయాత్మక మూడో సెట్‌లో క్రేజికోవా 4-5పాయింట్ల ఆధిక్యతలో ఉండి చివరి పాయింట్ సాధించేందుకు చెమటోడ్చాల్సి వచ్చింది. 2021లో క్రేజికోవా తొలిసారి ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను చేజిక్కించుకోగా.. మూడేళ్ల తర్వాత వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్‌ను తన ఖాతాలో వేసుకొని కెరీర్‌లో రెండో గ్రాండ్‌స్లామ్‌ను చేజిక్కించుకొంది. చెక్ రిపబ్లిక్ తరపున వోండ్రుసోవా, పెట్రా క్విటోవా, జానా నవోత్నా తర్వాత వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ నెగ్గిన మరో చెక్ క్రీడాకారిణిగా క్రేజికోవా మాత్రమే. నేడు పురుషుల సింగిల్స్ ఫైనల్..

వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ ఫైనల్ ఆదివారం జరగనుంది. గత సీజన్ ఫైనలిస్టులు కార్లోస్ అల్కరాజ్(స్పెయిన్), నొవాక్ జకోవిచ్(సెర్బియా)ల మధ్య టైటిల్ పోరు జరగనుంది. డిఫెండింగ్ ఛాంపియన్ అల్కరాజ్ వరుసగా రెండో ఏడాది ఫైనల్‌కు చేరుకొని రెండోటైటిల్‌పై గురి పెట్టాడు. మరోవైపు గత సీజన్ ఓటమికి బదులు తీర్చుకోవాలని జకోవిచ్ భావిస్తున్నాడు. ఈ మ్యాచ్ వీక్షించేందుకు అభిమానులు పోటెత్తనున్నట్లు సమాచారం. ఫ్యాన్స్ ఇంట్రెస్ట్‌ను సొమ్ము చేసుకు నేందుకు నిర్వాహకులు టిక్కెట్ రేటును రూ.3 కోట్లుగా నిర్ణయించినట్లు సమా చారం. కనీస ప్రారంభ టికెట్ ధర రూ.8.85 లక్ష లుగా ఉంది. ఇక సెంటర్ కోర్టుకు సమీపంగా ఉండే సీట్ల ధర రూ.31 లక్షలు కాగా.. మరికొన్ని సీట్ల ధర రూ.3కోట్లు ఉంది. దాంతో, ఈసారి వింబుల్డన్ ఫైనల్ మ్యాచ్ టిక్కెట్లకు క్రీడా చరిత్రలో కనీవినీ ఎరుగని ధర పలికింది.

క్రేజికోవా టైటిల్ కొట్టిందిలా : ఫైనల్ : పౌలిని(7) 6-2, 2-6, 6-4(గెలుపు), సెమీఫైనల్ : రైబకినా(4) 3-6, 6-3, 6-4(గెలుపు), క్వార్టర్‌ఫైనల్ : ఒస్టాపెంకో(13) 6-4, 7-6(7-4)(గెలుపు), ప్రి క్వార్టర్స్ : కోలిన్స్(11) 7-5, 6-3(గెలుపు), మూడోరౌండ్ : బౌజాస్ 6-0, 6-3(గెలుపు), రెండోరౌండ్ : వోలైనెట్స్ 7-6(8-6), 7-6(7-5)(గెలుపు), తొలిరౌండ్ : కుదెర్నెటోవా 7-6(7-4), 6-7(1-7), 7-5(గెలుపు)

విశ్వం వాయిస్ తెలుగు దినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్ CINEMA
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్యా వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com